ANDHRA JYOTI Vijayawada. Regd No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

సంపుటి 9 : సంచిక 151 విజయవాడ డిసెంబరు 3 1968 మంగళవారం | 6 పేజీలు 12 పైసలు

12/12/69

చందా రేట్లు

	ఎజెంట్ ద్వారా ఉచితం	పోస్టు ద్వారా ఉచితం
3 మాసానికి	3 75	5-00
మూడు మాసాలకు	11 25	15-00
ఆరు మాసాలకు	22 50	30 00
12 నెలకు	45-00	60 00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, బాక్సు నెం 334 విజయవాడ 2

తాపిని ప్రేమించేవారికి ఒక వజ్రసాదృశ్య

సిరిటోన్

ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!

ఈ ఉత్తమ ఆహార పానీయం మీ ఇంట్లో ఉండ గుణాంక రోజు సిరిటోన్ (కాఫీ) వంటకాన్నిస్తుంది.

సిరిటోన్ పుష్కలమైన కాఫీతో కూడ లభిస్తున్నది.

ప్రభుత్వంచే మున్సిపల్ కమిటీలకు సభ్యుల నామినేషన్

శాంతికి భంగంకలిగే ప్రాంతాలలో ఎన్నికల నిలుపుదల: మంత్రి ప్రకటన

మున్సిపాలిటీల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 2—

ఎన్నికలు జరపడంవల్ల శాంతికి భంగం వాటిల్లగలదని భావించిన పారిశ్రామిక ప్రాంతాలలో మున్సిపల్ కమిటీలకు సభ్యులందరినీ నామినేట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ చెంచురామానాయుడు నేడు అసెంబ్లీలో చెప్పారు

ప్రాంతీయ సంఘం సూచించినట్టు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల (సవరణ) బిల్లును మంత్రి నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఈ బిల్లువల్ల పారిశ్రామిక ప్రాంతాలలో మున్సిపల్ కమిటీలను నామినేట్ చేయడానికి ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది

ఈ ప్రతిపాదన ప్రజాస్వామ్య విరుద్ధమైనదని, శాంతికి భంగం వాటిల్లగలదని భావించిన పక్షంలో ఎంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు కూడా ఎన్నికలు జరగరాదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఆ తర్వాత ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది.

సభ్యులను నామినేట్ చేయాలనే ప్రతిపాదనను శ్రీ కృష్ణమూర్తి తీవ్రంగా విమర్శించారు.

నామినేషన్ బదులు ఎన్నికలు జరగాలని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రతిపాదించిన సవరణ ఓడిపోయింది.

ఈ బిల్లు గుత్తాధికారాలను ప్రభుత్వం చేతులు పెంచేందుకు తోడ్పడగలదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

"చీరాల మునిసిపాలిటీలో అసత్య విషయంలో ప్రభుత్వంవల్ల నేను పడ్డ బాధలు తలచుకున్నప్పుడు ఈ కొత్త బిల్లులో ప్రజలను మరెన్ని బాధలకు గురిచేస్తుందో అన్న భయం అందరికీ కలుగుతుంది" అని ఆయన అన్నారు.

ఈ వ్యవహారంలో మంత్రి తన పిర్యాదుకు జవాబుకూడా పంపలేదని అన్నారు.

భూమిశిస్తు సవరణ బిల్లు

తెలంగాణా ప్రాంతం భూమిశిస్తు సవరణ బిల్లుమీకూడా నేడు అసెంబ్లీ ఆమోదించింది.

షిక్కిదారులు పట్టాలు పొందడానికి మరొక మూడు సంవత్సరాల గడువు లభించింది.

జాతీయాభివృద్ధి మండలి ఇటీవల న్యూఢిల్లీ సమావేశమైనప్పటి ఫొటో. ఎడమనుంచి రెండవవారు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి ఆర్. గాడ్గిల్, మూడవవారు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ వి బి. రాజు

లియుషావ్ చీ కాల్చివేతకు విఫలయత్నం

హాంకాంగ్, డిసెంబర్ 2— అర్రెస్టు చేయబడిన చైనా రాష్ట్రాధినేత లియుషావ్ చీ-షెయువాన్ రాష్ట్రంలో మావో వ్యతిరేకుల అధీనంలోవున్న ప్రాంతానికి పారిపోవడానికి యత్నించగా, ఆయనపై కాల్పులు జరపగా అతను గాయపడినట్టు నేషనలిస్టు అనుకూల పత్రిక "హాంకాంగ్ టైమ్స్" నేడు వెల్లడించింది.

ఇటీవల చైనా నుంచి వచ్చిన హాంకాంగ్ యాత్రికుడు ఈ విషయాన్ని చెప్పినట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

గత అక్టోబర్‌లో పీకింగ్‌లో జరిగినచైనా కమ్యూనిస్టువార్షిక విస్తృత సమావేశంలో లియుషావ్-చీ ని పార్టీనుంచి ప్రభుత్వం నుంచి అర్రెస్ట్ చేసినట్టు ప్రకటించడం వల్ల పారిపోవడానికి ఆయన యత్నించినట్టు ఆ విదేశీయుడు చెప్పారు.

ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి అమెరికన్ కంపెనీ ప్రతిపాదన

ప్రభుత్వం ఆమోదించడంలో తప్పులేదన్ శ్రీ రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 2— విశాఖపట్టణంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి ఒక అమెరికన్ కంపెనీ చేసిన ప్రతిపాదనను ఆమోదించడంవల్ల ప్రభుత్వం తన పారిశ్రామిక విధానం నుంచి వైదొలగినట్టు కాదని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ సేట్ మంత్రి శ్రీ కె. రఘురామయ్య లోకసభలో శ్రీ డి. కరిటా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 2— లోకసభ స్పీకరు శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఢిల్లీనుంచి డిసెంబర్ ఆరవతేదీన ఇక్కడకు వస్తారు. అదేరోజు కాచీలో బయలుదేరి ఇల్లూరు వెళ్తారు. ఎనిమిదవ తేదీ ఉదయం తిరిగి హైదరాబాద్ వచ్చి, ఆరోజు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెడతారు.

ఇండియా, బ్రిటన్‌ల మధ్య స్నేహసంబంధాలు

మరింత మెరుగుపరచుకొనే విషయమై తాను చర్చించగలనని ఢిల్లీలో స్టూవర్టు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—

ఇండియాలో ఎనిమిది రోజులపాటు పర్యటించడానికి బ్రిటిష్ విదేశాంగ, కామన్వెల్తు సంబంధాల మంత్రి మైఖేల్ స్టూవర్ట్ నేడిక్కడకు వచ్చారు

ఇండియా, బ్రిటన్‌ల మధ్య ప్రస్తురంగల సంబంధాలను గురించి తాము భారతీయ నాయకులతో చర్చలు జరపగలమని ఆయన విమానాశ్రయంలో చెప్పారు.

ఉభయ దేశాల ప్రయోజనాలను గుర్తించడం ద్వారా ప్రస్తుత కాలాన్ని దృష్టిలో వుంచుకొని రెండు దేశాల మధ్య సంబంధాలను గురించి చర్చించాలని ఆయన అన్నారు,

పాలం విమానాశ్రయంలో స్టూవర్టుకు భారత విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ స్వాగతం చెబుతూ రేపు ఇక్కడ ప్రారంభం కానున్న చర్చలలో తాము ఉభయదేశాల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొనగలమని హామీ నిచ్చారు.

రేపు భారత నాయకులతో ప్రారంభం కానున్న చర్చలలో ప్రపంచ రాజకీయాలను గురించి. ఉభయదేశాలకు సంబంధించిన అంశాలనుగురించి చర్చించగలనని స్టూవర్టు అన్నారు.

ఇతర అంశాలతోపాటు పొరుగుదేశాల పట్ల ఇండియా దృక్పథం, పాకిస్తాన్, ఇండియాల మధ్య సంబంధాలను గురించి తాను తెలుసుకొనగలనని ఆయన అన్నారు.

రావల్పిండిలో చర్చల సందర్భంలో కాశ్మీర్ వివాదంపై మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా పాకిస్తాన్ స్టూవర్టును కోరినట్టు వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా "పాకిస్తాన్ అలా కోరలేదు" అని స్టూవర్టు బదులు చెప్పారు.

ఈ విషయంలో పాకిస్తాన్‌లో పత్రికలు వాటి కూడా తరచు ప్రశ్నించారని ఆయన అన్నారు

కాశ్మీర్ విషయంలో తలదూర్చే అవసరం తమకు లేదని, రెండు పక్షాలవారు కోరి, ఇందులో తాము సహాయం చేయడానికి అవకాశం కలదని భావించినప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకొనగలమని స్టూవర్టు స్పష్టం చేశారు.

తాను ఇండియా సందర్శించడం ఇదే ప్రథమమని ఆయన చెప్పారు.

స్టూవర్టు ఇంకా ఇలా అన్నారు:

ఇండియా బ్రిటన్‌ల మధ్య 21 సంవత్సరాలు కామన్వెల్తు సంబంధాలు వున్నవి. మన రెండు దేశాలమధ్య అనాదిగా సంబంధాలు వున్నప్పటికీ, రెండు దేశాల దృక్పథాలు తగిన విధంగా, హేతుబద్ధమైన పద్ధతిలో సంబంధాలు నెలకొల్పుకొనాలని మేము అభిలషిస్తున్నాము. ఈ విషయంలో మీరాష్ట్ర ఎతితోను ప్రపంచంలోను జరిపే సంభాషణలలో అధిపత్య ధోరణి లేదని ఆశిస్తున్నాము.

"రెండు ప్రధాన్యాలమధ్య పిర్యాహ సూటంగా చర్చలు జరపడం ఇందుకు తోడ్పడగలదని మేము ఆశిస్తున్నాము.

"రెండు దేశాలమధ్య కొన్ని కఠినాంశాలుగల సంబంధాలు పరస్పర అవగాహనకు తోడ్పడి నప్పటికి రెండు దేశాల ప్రయోజనాలను ఉభయదేశాలు సముచితంగా గుర్తించడం ద్వారా మన మధ్య సంబంధాలను మెరుగుపరచుకొనడానికి కృషి చేయాలి."

రెండు దేశాలమధ్య సంబంధాలను మెరుగుపరచుకొనడానికి కృషి జరగవలసి వున్నదని మీరు భావిస్తున్నారా అని ప్రశ్నించగా సత్సంబంధాలను పాడుకొనడానికి ఎప్పుడూ కృషి జరుగుతూనే వుండాలని స్టూవర్టు సమాధానం చెప్పారు.

లార్డ్‌మౌంట్‌బాటెన్ పట్ల పాకిస్తాన్‌లో విద్వేషం తగ్గినదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, దాన్ని గురించి ప్రత్యేకంగా నేనేమీ ప్రస్తావించలేదు. అక్కడి వాతావరణం విద్వేషపూరితంగా లేదు" అని స్టూవర్టు బదులు చెప్పారు.

న్యూఢిల్లీలో జూనాగఢ్ అంశం ఒప్పందాన్ని గురించికూడా చర్చలు జరపగలమని బ్రిటిష్ మంత్రి చెప్పారు.

అభివృద్ధి పథకం ఇస్తుంది, కేంద్రప్రభుత్వం తయారుచేసిన సమాన బిల్లుకొని విధంగా నష్టగురవ పడ్డవని శ్రీ రాజు తెలియజేశారు.

బిల్లును ప్రాంతీయ కమిటీకి పంపించారు

చర్చలో పాల్గొంటూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య లేదనుల పెంపకం అవసరం గురించి నొక్కి చెప్పారు.

లోకంతీరు

"మగాళ్ళ పెళ్లిలో ఎక్కిస్తున్నారేం, నన్ను."

"ఆడవాళ్ళపెళ్లిల్లో దొంగలు పడుతున్నార్ట"

కృష్ణానదీ జలాల వివాద పరిష్కారం

ట్రిబ్యునల్ సభ్యుల నియామకానికై చీఫ్ జస్టిస్‌కు అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2— కృష్ణా నదీ జలాల పంపిణీ విషయమై మైసూరు, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించే ట్రిబ్యునల్‌కు సభ్యులను నియమించ వలసిందిగా భారత ప్రధాన న్యాయమూర్తిని కోరినట్టు ఇరిగేషన్‌శాఖ ఉపమంత్రి శ్రీ నిద్దేశ్వర ప్రసాద్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ ఎన్. ఎ. అగాది అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉపమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

మద్రాసు నుంచి కేరళకు నియ్యం దొంగ రవాణా హెచ్చుగా జరుగుతున్నదని ప్రభుత్వం భావిస్తున్నట్టు ఆహార మంత్రి శ్రీ మరిళగన్ వెల్లడించారు.

ఎదుగు బొదుగులేని రాష్ట్రి ప్రాథమిక విద్యాకార్యక్రమాలు

పరిశీలనకు త్వరలో కేంద్రం నుంచి అధికారి రాక: కౌన్సిల్‌లో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 2—

రాష్ట్రంలో ప్రాథమిక విద్యావిధానంపై పరిశీలన జరిపి వృథా వ్యయాన్ని, మాంద్యాన్ని నిర్మూలించడానికి తగు సూచనలిచ్చేందుకు కేంద్ర నిపుణుని పర్యటన జరుగుతుంది.

ఈ విషయాన్ని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసన మండలిలో వెల్లడి చేశారు.

విద్యావిషయాలలో కేంద్రానికి సలహాదారు అయిన శ్రీ నాయర్‌ను రాష్ట్రంలో పర్యటించవలసిందిగా ప్రభుత్వం కోరిందని, ఈ కార్యక్రమం క్రింద కర్నూలు జిల్లా ఎన్నుకోబడినట్టు, ఈ వివరాలని పర్యటన త్వరలో జరుగుతుందని ఆయన వివరించారు.

ప్రశ్నోత్తర కాలంలో శ్రీ నరసింహారావు ఈ వివరాలను ప్రకటించారు.

ప్రాథమిక విద్యా స్థాయిలో కొంత వరకు వృథావ్యయం, మాంద్యం వున్నదని ప్రభుత్వం భావించింది దీనిని అరికట్టాలని ప్రభుత్వం అనుకొన్నట్టు ఆయన వివరించారు.

కొఠారి కమిషన్ నివేదికపై వేసిన ప్రధాన ప్రశ్నకు సమాధానంగా చెబుతూ ఆ నివేదికలోని కొన్ని అంశాలపై వివరణలను ప్రభుత్వం అడిగిందని, వాటిపై కేంద్రం సమాధానాలకు ఎదురు చూస్తున్నదని శ్రీ నరసింహారావు చెప్పారు.

ఏ అంశాలపై కేంద్రాన్ని వివరించమని అడిగారో పేర్కొనవలసిందని సభ్యులు పట్టుపడేయగా కేంద్రం, రాష్ట్రాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను బయట పెట్టకూడదని శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

అయితే సమాధానం వచ్చిన వెంటనే కొఠారి కమిషన్ సిఫారసులపై కడపటి నిర్ణయం తీసుకొనడానికి ప్రభుత్వం శాసనసభ సమావేశం చేయ్యదని ఆయన హామీ ఇచ్చారు.

కొఠారి కమిషన్ సిఫారసులపై రాష్ట్రప్రభుత్వం శాశ్వతమైన నిర్ణయాలను తీసుకొనదని వాటినే కేంద్రానికి నివేదించిందని ఆయన వివరించారు

ఆ దృష్టిపై కేంద్రం అభిప్రాయాలు తెలుసుకొన్న తరువాత, విద్యా కేంద్ర సలహా మండలి చర్చించిన అనంతరం కూడా పరిశీలించవలసి వుందని రాష్ట్ర విద్యా మంత్రి చెప్పారు.

శ్రీ చెంగల్‌రెడ్డి వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్న జూనియర్ కళాశాలలో దాలికలకు కూడా ఉచిత విద్యా సౌకర్యాలు విస్తరించ గల శాహతులో రాష్ట్రం లేదని విద్యా మంత్రి అన్నారు.

కోర్సు మార్చిన తరువాత 12వ తరగతిలోని దాలికలకు ఈ సౌకర్యం ఎందుకు లేకుండా పోవాలని శ్రీ రెడ్డి అడుగగా ఈ క్రొత్త కోర్సు యూనివర్శిటీ అధీనంలో వుంటుందని, అది మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీతో సమానం కాదని శ్రీ నరసింహారావు చెప్పారు.

శ్రీ ఆనందం మాటాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ప్రణాళికలు కొన్ని విషయాలలో తప్పుడుగా వున్నాయని విమర్శించారు. 22 కోట్ల రూపాయల విలువగల అధునాతన యంత్రాలను కొనుగోలు చేసిన తరువాత కూడా సింగరేణి గనుల కంపెనీ నష్టంతో నడుస్తున్నదని, ఎగుమతులు తగ్గిపోయాయని ఆయన చెప్పారు. ఇది "బంగారు గ్రుడ్లుపెట్టే బాతును వంపినట్టుగా ఉంది"ని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ప్లాన్ కాలాలు. ఇంతకంటే అధ్వాన్న పరిస్థితి ఉండదని కూడా ఆయన అన్నారు.

22 కోట్ల రూపాయలకు కేంద్రానికి వడ్డీ క్రింద ప్రతి సంవత్సరం 1.20 కోట్ల రూపాయలు చెల్లించుతున్నారని, ఇదంతా వృథాయని ఆయన చెప్పారు.

బీహార్‌లోని బొగ్గుగనుల నుంచి కొత్త గూడెం బొగ్గుకంటే ఆరు శాతం తక్కువ రేటుకు మద్రాసుకు సరఫరా చేస్తుంటే, లోపాన్ని సవరించలేకపోతున్నాం, మద్రాస్‌కు సమీపంగాఉన్న కొత్తగూడెంనుంచి సరఫరా చేయలేకపోతున్నామని ఆయన విమర్శించారు.

రాష్ట్రానికి ప్రణాళికా బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వంగల్‌రెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రాల మధ్య కేంద్రం సంపదీ చేయవలసిన నిధులను సక్రమంగా పంచలేదన్న అభిప్రాయం చెలిబుచ్చారు. రాష్ట్రాల వాటాలను సమానంగా పంచడానికి రాజ్యాంగం మార్పు చేయవలసిన అవసరం వుందని ఆయన చెప్పారు.

మితవాద కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ మక్కం మొయిద్దీన్ ప్రసంగిస్తూ, రివ్యూషనరీ కమ్యూనిస్టులపైతీవ్రమైనదాడి తీసుకోవాలని కోరారు.

మావోను కొలవవచ్చు. కాని ప్రజలను

(మిగతా 4 వ పేజీలో)

భారత ఆర్థిక వేత్తల మహాసభ

ఈ నెల 26 న శ్రీ మొరార్జీ చే హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 2— ఈనెల 26 న ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ భారత ఆర్థిక శాస్త్రవేత్తల మహాసభ, ఉస్మానియా సర్వోత్సవ సభను ప్రారంభిస్తారు.

మూడు రోజులుగా జరిగే ఈ మహాసభకు దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు వస్తారని యూనివర్శిటీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

2 కోట్ల ఎకరాల మెట్ట భూమికి భూసార రక్షణ పథకాలు

భూమి అభివృద్ధి బిల్లు ప్రవేశపెడుతూ శాసనసభలో రెవిన్యూమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 2—

రాష్ట్రంలో మెట్టప్రాంతంలోని రెండు కోట్ల ఎకరాలలో భూసార రక్షణ పథకాలను చేపట్ట తలపెట్టినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ వి బి రాజు నేడిక్కడ ప్రకటించారు

వ్యవసాయ మంత్రి తరపున ఆంధ్రప్రదేశ్ భూమి అభివృద్ధి పథకాల బిలును ప్రతిపాదిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. భూమి అభివృద్ధి పథకాలను అమలు జరపేందుకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని కూడా శ్రీ రాజు తెలియజేశారు.

బిల్లుపై శాసనసభ నేడు అసంపూర్ణచర్చ జరిపిన తరువాత సభ నేటికి వాయిదా పడింది.

భూసారరక్షణ పథకాల ప్రాధాన్యతను నొక్కి చెబుతూ శ్రీ రాజు, పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో 75 లక్షల ఎకరాలకు రక్షణ కట్టల నిర్మాణం పూర్తి చేస్తే, ఆంధ్రరాష్ట్రంలో 4.35 లక్షల ఎకరాలకు మాత్రం రక్షణ కట్టలను ఏర్పాటు చేయగలిగామని చెప్పారు. మెట్ట భూములు కోత పడకుండా కాపాడడానికి, వర్షపు నీటిని నిలవ చేయడానికి ప్రభుత్వం ప్రజలు తమ దృష్టిని కేంద్రీకరించవలసిన సమయం వచ్చిందని ఆయన చెప్పారు.

"భూగర్భ జలం ఏమాత్రం లభ్యమౌతుందో పరిశీలించకుండా ఒక ప్రాంతంలో గ్రుడ్డిగా బావుల త్రవ్వకం కార్యక్రమం ప్రారంభించడం వలన లాభంలేదు"ని శ్రీ రాజు చెప్పారు. "నీటిని వడకట్టే పథకాలనుకూడా చేపట్టాలి"ని కూడా మంత్రి చెప్పారు.

ప్రతి జిల్లాకు భూమి అభివృద్ధి కమిటీ ఏర్పాటుచేయడానికి ఈబిల్లు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితులలో పథకాలు రూపొందించమని కమిటీలను ఆదేశించే అధికారం. ఆ పథకాలను అమలు జరపడం వలన అయ్యే ఖర్చులను భూకామందులనుంచి, ఆ పథకాల వలన లాభపడిన వారినుంచి తిరిగి సూలుచేసే అధికారం ఆ కమిటీలకు ఈ బిల్లు ద్వారా సంక్రమిస్తుందని మంత్రి చెప్పారు.

అంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) భూమి అభివృద్ధి పథకాల చట్టం, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) భూమి

మంత్రులు, అధికారులపై వచ్చిన అవినీతిఆరోపణలు

దర్యాప్తుకు ఉన్నతాధికార సంఘం నియమించాలని శ్రీ వి. రామారావు సూచన

గవర్నర్ ప్రసంగంపై శాసనమండలిలో చర్చ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 2—

రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోసహా ఉన్నతాధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు నిమిత్తం ఒక ఉన్నతాధికార దర్యాప్తు సంఘాన్ని నియమించాలని జనసంఘ్ సభ్యుడు శ్రీ వి రామారావు శాసనమండలిలో నేడు విజ్ఞప్తి చేశారు.

ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత తెలియజేస్తున్న తీర్మానంపై ఆయన మాట్లాడారు.

మంత్రులు బంధుప్రీతి, అక్రమ పక్షపాతం, అవినీతి విధానాలను అవలంబిస్తున్నారని శ్రీ రామారావు ఆరోపించినప్పుడు మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ ఆనందం, మరికొందరు కాంగ్రెస్ సభ్యులు కల్పించుకుని ప్రత్యేకంగా వివరణాత్మకమైన ఆరోపణలు చేయాలని కోరారు. ప్రతిపక్షం పెక్కు సందర్భాలలో వివరణాత్మకమైన ఆరోపణలు చేస్తూనే వున్నదని, అయితే ఫలితం కనిపించలేదని శ్రీ రామారావు అన్నారు.

ఇటువంటి ఆరోపణలపై విచారణ జరిపే నిమిత్తం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించాలని అయనకోరారు. అట్టి పరిస్థితిలో అన్ని విషయాలు బయటపడగలవని ఆయన పేర్కొన్నారు.

తనని విమర్శించాడన్న కోపంతో ఒక మంత్రి ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్‌కివెళ్ళి ఒక వ్యక్తినికొట్టాడని శ్రీ రామారావు ఆరోపించారు. ఒక మంత్రి పట్టాన్ని తన చేతులలోకి తీసుకొనడానికి ఇదే మార్గమా అని ఆయన ప్రశ్నించారు.

మంత్రులు తమను కలుసుకున్న వ్యక్తులు చెప్పే విషయాలను పావధానంగా వినాలి కాని కొట్టరాదని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో కొందరు సభ్యులు, అధ్యక్ష స్థానంలోవున్న డిప్యూటీ చైర్మన్ శ్రీ ఎం. ఆనందం దెబ్బలు తిన్నవ్యక్తి ఎవరో తెలపాలని కోరారు. శ్రీ రామారావు సమాధానంచెబుతూ "అవ్యక్తిని నేను తీసుకువచ్చి మీ ముందు నిలబెట్టగలను. మీరు అతనికి సహాయంచేసే ఎట్టి ఉత్తరువునయినా చేయగలరా?" అని ప్రశ్నించారు.

సమాధానం రానందున శ్రీ రామారావు తమ ప్రసంగం కొనసాగించారు.

"ఆహారధాన్యాల దొంగరవాణా సాగిస్తున్న ముఠాతో ఒక మంత్రి కుమారునికి సంబంధం వున్నట్టు తెలిసింది, అయితే ఏమి ప్రయోజనం? దర్యాప్తు జరపడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు.

విజయవాడలోని ఒక తెలుగు పత్రికకు పోలీసుల సహాయం అందుతున్నట్టు వచ్చిన వార్తపై దర్యాప్తు జరిపి అట్టి సహాయాన్ని ఆపడానికి ప్రయత్నించాలని ఆయనకోరారు.

ఆంధ్రుమందు గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత తెలియజేసే తీర్మానం ప్రవేశపెట్టడానికి శ్రీ ఆనందం లేచినప్పుడు ప్రతిపక్ష సభ్యులు శ్రీ కూర్మాచారి చైర్మన్ సభలో లేనప్పుడు డిప్యూటీ చైర్మన్ పార్టీలకు అతీతంగా వుండాలని అభ్యంతరం చెప్పారు. దానిని శ్రీ వి. వి. రాఘవాచారి కూడా సమర్థించారు, అయితే చైర్మన్ శ్రీ పి. రంగారెడ్డి ఈ అభ్యంతరాన్ని తోసివుచ్చారు.

1968 డిసెంబర్ 3 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర మార్గశిర బుద్ధ చతుర్దశి
చతుర్థి : రాత్రి 2–03 వరకు ; ఉదయం 6–38
వర్జ్యం : రాత్రి 8–04 నుంచి 9–52 వరకు

* * *

1968 డిసెంబర్ 4 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర మార్గశిర పూర్ణిమ
పూర్ణిమ : తె॥ 4–37 కృత్తిక : ఉదయం 9–30
వర్జ్యం : రాత్రి 3–28 నుంచి 5–16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రాష్ట్రంలో రోడ్లు

రహదారి సౌకర్యాలకు అమెరికాది పెట్టిన పేరు. కాగా, రహదారి అసౌకర్యాలకు, అధ్వాన్నపు స్థితికి ఇండియాది అగ్రతాంబూలం.

తిరిగి ఇండియాలో ఆంధ్రప్రదేశ్ రోడ్లు మరీ అధ్వాన్నమైనవి మద్రాసు రాష్ట్రపు రోడ్లతో కూడా అవి పోలికకు రావు మద్రాసు రాష్ట్రం పొలిమేరలు దాటి మన రాష్ట్రంలో ప్రవేశించగానే గతుకుల రోడ్లు ప్రారంభమవుతాయి

ఆంధ్రప్రదేశ్ రోడ్లు అధ్వాన్నంగా వుంటాయని మొన్న విశాఖపట్టణంలో మోటారు రవాణా ఆపరేటర్ల సభలో పాల్గొన్న కేంద్ర మంత్రి డాక్టర్ వి కె. ఆర్. వి రావు, రాష్ట్ర మంత్రి శ్రీ జె వి నరసింగరావు కూడా అంగీకరించారు

మనది వ్యవసాయ ప్రధాన రాష్ట్రం వ్యవసాయోత్పత్తుల రవాణాకు గ్రామీణ ప్రాంతాలలో వివిధ గ్రామాలను పట్టణాలతో కలుపుతూ రోడ్లు విస్తారంగా వుండడం అవసరం అయినా, ఈ సౌకర్యానికి నోచుకోని గ్రామాలు అనేకం రాష్ట్రంలో వున్నాయి

రోడ్ల నిడివి తక్కువ కావడం అటుంచి, రాష్ట్రంలో ప్రస్తుతం వున్న రోడ్లలో కూడా అనేకం సరియైన స్థితిలో లేవు ఇటీవల రవాణా సౌకర్యాల విషయమై జరిగిన ఒక సర్వే నివేదిక మన రాష్ట్రంలో 5925 కల్వర్టులు దుర్బలంగా వున్నాయని, 147 వంతెనలు అసలే లేవని తెలుపుతున్నది

కొత్త రోడ్ల నిర్మాణానికేమి, పాతవాటి నిర్వహణకేమి, మరమ్మతులకేమి ఇతోధికంగా కేటాయింపులు జరగాలి. చతుర్థ ప్రణాళికలో కనీసం 25 కోట్ల రూపాయలైనా కేటాయింపు జరగాలని రాష్ట్ర మంత్రి శ్రీ నరసింగరావు చెప్పారు.

ప్రణాళికలు ప్రారంభమైన తర్వాత ఒక ప్రణాళిక నుంచి మరొక ప్రణాళికకు కేంద్రం, రాష్ట్రాలు కలిసి రోడ్లపై చేసే వ్యయం పెరుగుతున్నమాట నిజమే కాని, కడచిన మూడేళ్లుగా ఈ వ్యయం క్రమంగా తగ్గుతున్నది 1966–67లో 111 కోట్లు ఖర్చుచేయగా 1967–68లో 101 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో వ్యయం 91 కోట్లు మాత్రమే. ఇది ఎంతైనా శోచనీయ పరిస్థితి.

మన ఆర్థిక వ్యవస్థ క్రమక్రమంగా విస్తరిస్తున్నది వాణిజ్యావసరాలు, వ్యవసాయావసరాలు పెరుగుతున్నాయి ఇందుచేత రోడ్లపై రాకపోకల రద్దీ, రవాణా రద్దీ కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి 1970–71 నాటికి ఈ రద్దీ తృతీయ ప్రణాళిక అంతంనాటి రద్దీకి రమారమి రెట్టింపు కానున్నది. దీనికి తగినట్టుగా రోడ్లనిడివి, వాటికి సంబంధించిన ఇతర సౌకర్యాలు పెరగవలసి వుంది. రైల్వేలు, తదితర మార్గాల విస్తరణ ఎంత అవసరమో రోడ్ల అభివృద్ధి కూడా అంత అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల అభివృద్ధికి అదనపు గ్రాంట్ల మంజూరు విషయం ఆలోచిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. ఇది ముదావహం రాష్ట్రంలో జాతీయ రహదార్ల నిడివి 1456 మైళ్ళున్నది క్రమంగా పెరుగుతున్న రద్దీని తట్టుకునే నిమిత్తం ఇందులో 450 మైళ్ళ మేరకు "డబ్లింగ్" చేయడానికి విధులు కావాలని రాష్ట్రం కమ్యూనికేషన్ల మంత్రి కోరారు జాతీయ రహదారుల నిర్వహణకు కేంద్రం ఇచ్చే గ్రాంట్లు చాలా తక్కువగా వుంటున్నవని కేంద్ర మంత్రి కూడా అంగీకరించారు కనుక, అదనపు గ్రాంట్లకై రాష్ట్రం చేస్తున్న అభ్యర్థనను కేంద్రం మన్నించగలదని ఆశించవచ్చు.

కేరళలో ముస్లిం జిల్లా

కేరళలో శ్రీ నంబూద్రిపాద్ ప్రభుత్వం కమ్యూనిస్టు విప్లవాన్నే కాదు, "కమ్యూనలిస్టు" విచ్ఛిన్నకర శక్తులను కూడా ప్రోత్సహించడానికి సదుం బిగించింది. అది కొత్తగా నిర్మింపదలుస్తున్న ముస్లిం మెజారిటీ జిల్లా ఇందుకు ఉదాహరణ.

ప్రస్తుతపు కాలికట్, పాల్‌ఘాట్ జిల్లాల నుంచి మలప్పురం జిల్లాను నిర్మించాలని నంబూద్రిపాద్ ప్రభుత్వం ప్రతిపాదన. ఇందుకు అవి ఏవేవో కారణాలు చెబుతున్నది. కాలికట్ జిల్లాలో జనసంఖ్య మరీ హెచ్చుగా వున్నదట. అందుచేత దానినుంచి కొన్ని భాగాలను విడదీయాలట. కాని, కాలికట్ జిల్లాకంటె జనసంఖ్యలో పెద్దవి 27 జిల్లాలు, విస్తీర్ణంలో పెద్దవి 200 జిల్లాలు ఇండియాలో వున్నట్టు ఒక అంచనా. శ్రీ నంబూద్రిపాద్ సూత్రాన్ని అనుసరిస్తే వీటినన్నిటిని పునర్విభజించాలి

పరిపాలనా సౌలభ్యం కోసమని, ఆ ప్రాంతం అభివృద్ధికి తగు చర్యలు తీసుకొనడానికి దోహదకరమని కొత్త జిల్లా ఏర్పాటును సమర్థిస్తూ కేరళ వామపక్ష ప్రభుత్వం చెబుతున్న కారణాలేవీ సహేతుకం కావు ఇవన్నీ కాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ మేత కోసమన్న సామెతను పోలినవే.

కొత్త జిల్లాలో ముస్లిములది మెజారిటీగా వుంటుంది అది అనువాయితీగా వస్తున్న మెజారిటీ అయితే దాన్ని గురించి చెప్పుకోవలసిన పనిలేదు. కాని, ప్రత్యేకించి ముస్లిములకు మెజారిటీగా వుండే విధంగా జిల్లాలను పునర్వ్యవస్థీకరించి కొత్త జిల్లాను ఏర్పాటు చేయబోవడంలోనే కేరళ ప్రభుత్వపు దురుద్దేశం స్పష్టమవుతున్నది.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో ముస్లింలీగ్ ఒక భాగస్వామిని. దాన్ని సంతృప్తిపరచడానికి, అది ఫ్రంట్‌లోనే వుండేట్టు చేయడానికి కేరళ మార్క్సిస్టు ప్రభుత్వం ఈ కొత్త జిలా ఏర్పాటును సంకల్పించింది.

రాష్ట్ర పరిపాలనా సమస్యల పరిశీలనకు కేరళ ప్రభుత్వం నియోగించిన శ్రీ ఎం. కె. వెల్లోడి అభిప్రాయం ప్రకారం కేరళలో కొత్త జిల్లా ఏర్పాటుకు ఎట్టి ఆవశ్యకత లేదు విజానికి ఇప్పుడున్న జిల్లాల సంఖ్యను తొమ్మిది నుంచి ఆయిదుకు తగ్గించాలని ఆయన సూచించారు ఇంతే కాకుండా, మలప్పురం జిల్లా కేరళలో ఒక చిన్న పాకిస్తాన్‌ను ఏర్పాటు చేయడమే కాగలదని కూడా శ్రీ వెల్లోడి అభిప్రాయపడ్డారు

కమ్యూనిస్టులు–వారు ఏ రకానికి చెందినవారైనా- మతాలను, మత ప్రాతిపదికపై విభేదాలను తాము గుర్తించబోమని పైకి చెబుతూ వుంటారు దేశాలను, జాతులను దేశాల సరిహద్దులను కూడా తాము గుర్తించనివారమని, తమది అంతర్జాతీయ దృక్పథమని కూడా వారు గొప్పలు చెప్పుకుంటారు. ఇది కేవలం వంచనాత్మక వినాదం తప్ప మరొకటి కాదు. తమ ప్రాబల్య విస్తరణకోసం వారు ఎంత ఉన్మాదార్భాలనైనా గాలికి వదలివేస్తారు మతతత్వానికి ప్రబల విరోధులమని చెప్పుకునే మార్క్సిస్టులు కేరళలో పూర్తిగా మతతత్వ రాజకీయ పక్షమైన ముస్లిం లీగ్‌తోకలిసి ప్రభుత్వాన్ని స్థాపించారంటే అంతకంటె అవకాశవాదం, నీతి బాహ్యత ఏముంటుంది ? ఇప్పుడు కొత్త జిల్లాను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన కూడా ఈ అవకాశవాదానికే మచ్చుతునక

ఆదరణలో ఏ కొద్ది లోటుపాట్లు వున్నా, మొత్తంమీద సెక్యులర్ ఆదర్శాన్ని, రాజ్యాంగాన్ని అనుసరిస్తున్న దేశం ఇండియా. ఈ ఆదర్శాన్ని పూర్తిగా ఆదరణలోకి తీసుకురావడానికి ఇంకా ఎంతో కృషి జరగవలసి వుంది. వివిధ మతాల మధ్య సామరస్యాన్ని, సహనాన్ని, సహజీవనాన్ని సుస్థిరం చేయవలసి వుంది. ముస్లింలో, మరొక మతంవారో అధికసంఖ్యాకులుగా వుండే జిల్లాను కొత్తగా ఏర్పాటు చేయడం, ఈ లక్ష్యానికి విరుద్ధం కాదా? ఇందువల్ల మతాల మధ్య విభేదాలు మరింత అధికం కావా? ఏమైనా, అన్ని విధాలుగా విచ్ఛిన్నకర శక్తులకు ప్రోత్సాహం కల్పించడం, తమ రాష్ట్రాన్ని అరాజకంలో పడవేసి తమ పార్టీ ప్రయోజనాలను సాధించుకొనజూడడం కేరళ మార్క్సిస్టుల ఆశయమై పట్టు కనబడుతున్నది.

ఇండో-జాపనీస్ సహకారావకాశాలు

ఇండియా, జపాన్ దేశాలమధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించు కొనేందుకు న్యూఢిల్లీలో అయిదు రోజులపాటు రెండు దేశాల ప్రతినిధులు విపులంగా చర్చలు జరిపారు. కొంత కాలంగా ఉభయదేశాల మధ్య జరుగుతున్న సంప్రతింపులకు తుది రూపం సమావేశంలో ఇచ్చారు.

రెండవ ప్రపంచ సంగ్రామం తరువాత జపాన్ ఆర్థిక రంగంలో ఎంతో ముందడుగు వేసింది. జపాన్ ముఖ్యంగా ప్లాస్టిక్సు, ఎరువులు, ఎలెక్ట్రానిక్స్, ఉక్కు, ఎగుమతులలో ఏనిడ్డిగాంచింది. ప్లాస్టిక్సు ఎగుమతులలో ప్రపంచంలో రెండవస్థానం సంపాదించుకున్నది. ఇండియా, జపాన్‌ల మధ్య ఎన్నోరంగాలలో పరస్పరసహకారాభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయి. ప్రధానంగా వాణిజ్య, ఆర్థిక సహాయరంగంలో ఎటిష్టమైనసంబంధాలను ఉభయ దేశాలు నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ సమావేశంలో జపాన్ వాణిజ్య ప్రతినిధి శ్రీ షిజిమోనగానో భారత ప్రతినిధివర్గానికి నాయకుడు శ్రీ బి. ఆర్. భగత్ నాయకత్వం వహించారు. ఆర్థికరంగంలో అనుభవము, శక్తిగల జపాన్‌దేశం ఆసియాలో ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక పాత్ర వహించాలని జపాన్ దేశం ఆశిస్తున్నది.

ఇండియాలో పెట్టుబడులు, ఋణాలు

జపాన్ దేశం అనుకున్నంతగా ఇండియాకు ఋణాలు ఇవ్వడంలో ముందుకు రావడం లేదు. ఇండియాలో ఆర్థిక మాంద్యమే ప్రధాన కారణమని చెప్పారు. ఇండియాలో అత్యధిక మొత్తంలో పెట్టుబడి పెట్టిన దేశాలలో బ్రిటన్ మొట్టమొదటిది. అమెరికా, జర్మనీ, ఇటలీ, జపాన్ వంటి దేశాల వ్యాపారులు ఇతర దేశాలలో పెట్టుబడి పెట్టగల స్థోమత వున్నప్పటికి ఇండియాలో వాణిజ్య దృష్ట్యా చెప్పుకోదగు పెట్టుబడులు పెట్టలేక పోయినవి. అమెరికావంటి అగ్ర దేశాల నుంచి విదేశ మారకద్రవ్యాన్ని సుమారు 7000 కోట్ల రూపాయలు ఇప్పటి వరకు ఇండియాకు ఇచ్చి అభివృద్ధి కృషికి దోహదం చేసింది.

ఇండియాలో ప్రజల జీవిత ప్రమాణాల అభివృద్ధికి విదేశ మారక ద్రవ్యం ఎంతైనా అవసరం. పట్టణ ప్రాంతాలలోనే కాక గ్రామీణ ప్రాంతాలలో

శ్రీ
డి. బాపయ్య

కూడా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో మనమెంతో విదేశ పెట్టుబడులమీద ఆధారపడవలసి వచ్చినది. దేశంలో ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన పురోభివృద్ధిచేయడానికి కొన్ని ముఖ్యమైన యంత్రాలు, ముడిపదార్థాలు, ఎరువులు, దిగుమతి చేసుకొనకతప్పదు. దేశీయ యంత్రాలను తయారు చేయడంలో వారుకొనడంలో ఇండియా అభివృద్ధిని సాధించింది. ఈ సందర్భంలో ప్రపంచం బ్యాంకు చేసిన అవిరళకృషిని శ్లాఘించాలి.

పేటెంట్ బిల్లు

ఇండియాలో వర్యటిస్తున్న జపాన్ ప్రతినిధి వర్గం పార్లమెంటు ముందున్న పేటెంట్ బిల్లును గురించి ప్రస్తావించారు. ఆర్థిక రంగంలో పారిశ్రామికాభివృద్ధి కొరకు పేటెంట్ బిల్లును ఇస్తారు. పేటెంట్ చేసుకొన్న వ్యక్తికి, ఇతరులు ఆ వస్తువులను తమ ప్రయోజనానికి ఉపయోగించకొనకూడదే ప్రతిఫలాన్ని కోరేహక్కు వుంటుంది. పేటెంట్లు పరిమిత కాలానికి మాత్రమే వుంటాయి. ఆటువంటివి నిరుపయోగంగావున్న పేటెంట్ల హక్కులను స్వాధీన పర్చుకొనేందుకు ప్రభుత్వానికి అధికారాన్ని చ్చే బిల్లులోని భాగాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఉభయదేశాలమధ్య పరస్పర సామరస్యం దృష్ట్యా జపాన్ యంత్రాలకు, విడి సామగ్రికి ఇండియాలో మంచి గిరాకీకి అవకాశం కలదని జపాన్ బృందం వారు అభిప్రాయపడ్డారు.

సాంకేతిక విజ్ఞానం - కార్మికశక్తి

జపాన్ సాంకేతిక ఎఱ్ఱా నైపుణ్యాలను ఇండియాలోని కార్మిక శక్తికి మేళవించి ఉభయదేశాల స్వీయ అవసరాలకు మాత్రమే కాక పొరుగు దేశాలకు ఎగుమతి చేయడానికి సైతం మేలిరకం వస్తువులను భారీఎత్తున ఉత్పత్తి చేయవచ్చు. దీనికి విదర్శనం ఆసియాలోతెల్ల, పెద్దదైన ఇనుపగని మధ్యప్రదేశ్‌లోని "బైలదిల్లా" పథకం నాంది కాగలదు. ఈ ప్రాజెక్టును జపాన్ సాంకేతిక నిపుణులు, పరికరముల సహాయంతో నిర్మింపదారు. ప్రపంచంలో తెల్ల సంపన్నమైన ముడి ఇనుములోపాటు మొత్తం 300 కోట్ల టన్నుల ముడి ఇనుమును దిన ఉత్పత్తి చేయగలదు. "బైలదిల్లా" ప్రాజెక్టు నిర్మాణం ఇండియా, జపాన్ సంబంధాలలోను, చరిత్రలోను, ఒక ఉజ్వల ఘట్టం.

ఉభయదేశాల సమావేశం చక్కని సుహృద్భావ వాతావరణంలో నిర్మాణాత్మకమవనలతో రూపొందించినదినడంలో సందేహం లేదు.

ప్రజలలో నిరాశా భావం పెరుగుదల

శ్రీ మురార్జీదేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—ప్రజలు దేశంలోని ఇబ్బందులను ఎదుర్కొనడంలో నిరాశావాదం అవలంబిస్తున్నారని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ పేర్కొన్నారు.

ఇక్కడి లిబ్‌వర్క్ భవన్‌లో జరిగిన ప్రజాసేవకుల సంఘం వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ దేశాయ్ ప్రపంచంలోని ప్రతి దేశం నుంచి రీసుకున్న ఋణాలను వడ్డీతో కూడా చెల్లించలేని స్థితిలో దేశం వున్నదని సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. సేవక్‌రాం చేసిన ప్రసంగాన్ని వ్యతిరేకించారు.

"ఇటువంటి ప్రసంగాలను ప్రజలు విన్నారు. దేశ ప్రజలందరు ఉత్సాహంతో దేశంకోసం కృషిచేయాలి' అని శ్రీదేశాయ్ అన్నారు.

సినిమా హాలుపై విద్యార్థుల దాడి

హజారీబాగ్, డిసెంబర్ 2— రెండు వేలమంది విద్యార్థుల సమూహం స్థానిక సినిమా హాలుపై దాడిచేసినట్టు తెలుస్తున్నది. వారు రాళ్ళు విసరి తలుపులను, కిటికీ అద్దాలను పగలగొట్టారట.

వారికి విర్జయించిన కోటాను మించిన విద్యార్థి కన్సెషన్ యివ్వడానికి యజమానులు నిరాకరించిన ఫలితంగా విద్యార్థులు ఈ దాడి జరిపినట్టు తెలుస్తున్నది.

రాంచీ సంఘటనలో పాక్ అధికారి జోక్యం?

రాజ్యసభలో మంత్రిచే ప్రకటన చేయించాలని ప్రతిపక్ష సభ్యుల విఫలయత్నం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—రాంచీలోని భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ విధ్వంసానికి జరిగిన ప్రయత్నంలో పాకిస్తాన్ హైకమిషన్ రెండవ కార్యదర్శి ధన సహాయం చేశాడా అన్న అంశంపై ప్రభుత్వం నుంచి సవివరమైన ప్రకటన రాబట్టాలని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు నేడు ప్రయత్నంచేసి విఫలురయారు.

ప్రతిపక్షంనుంచి ముఖ్యంగా జనసంఘ్ సభ్యుల నుంచి వచ్చిన పెక్కు ప్రశ్నలకు పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ సమాధానం చెబుతూ ప్రతిపక్ష సభ్యులు కోరిన విధంగా ప్రకటన చేయడానికి తిరస్కరించారు. దీనికిసంబంధించి నలుగురు ముస్లిం ఉద్యోగులపై కోర్టులో విభారణ జరుగుతున్నదని, కోర్టు విచారణలో వున్న అంశంపై ప్రకటన చేయరాదని ఆయన ప్రతిపక్షం అభ్యర్థనలను త్రోసివుచ్చారు.

1964 లో భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై న్యాయ విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి వి. ముఖర్జీ నివేదికలో ఇటువంటి విషయాలు ఏమీ వెల్లడికాలేదని శ్రీ అహ్మద్ పేర్కొన్నారు.

"ముఖర్జీ నివేదిక రావడంతోనే పోలీసు దర్యాప్తు ప్రారంభమయింది. భారీయంత్రాల నిర్మాణ కర్మాగారంలో అప్పుడు జరిగిన అగ్నిప్రమాదం సందర్భంగా అరుగురు ముస్లింలపై దాడీపీటు దాఖలు చేయడం జరిగింది. అందులో ఇరువురు వ్యక్తులను విడుదలచేశారు. నలుగురిపై రాంచీ సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతున్నది." అని ఆయన చెప్పారు.

నిమ్మట శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నకు సమాధానంగా మంత్రి, నిందితులు నేరాలు అంగీకరిస్తూ ప్రకటన చేసినట్టు తెలుస్తున్నదని చెప్పారు, కాని ఆ ప్రకటనలను నేను సభలో బయట పెట్టజాలను. కోర్టు తీర్పు వచ్చినప్పుడే ఈ వివరాలు తెలుస్తాయి' అని ఆయన అన్నారు.

ప్రధాన ప్రశ్నను అడిగిన జనసంఘ్ సభ్యుడాక్టర్ భాయ్ మహావీర్, "రాంచీలోని పాకిస్తానీ హైకమిషన్ ప్రస్తావన వచ్చిందా అన్న విషయం మాత్రమే నేను తెలుసుకొనగోరుతున్నాను" అని అన్నారు. అటువంటి ప్రస్తావన వున్న పక్షంలో నేను అనుబంధ ప్రశ్నలు వేయను. లేని పక్షంలో ప్రశ్నల ప్రసక్తేలేదు.''అని ఆయన వివరించారు.

మంత్రి, న్యాయమూర్తి ముఖర్జీ నివేదికలోని అంతిమ నిర్ణయాలను జదివి ఇంతకు మించి నేను ఏమీ మాట్లాడజాలను అని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులతోసహా పెక్కుమంది సభ్యులు మంత్రి ప్రకటనకు విరసన తెలిపారు.

ఈ సమస్య తీవ్రమైనదని మంత్రి సరి అయిన ప్రకటన చేయని పక్షంలో మైనారిటీ వర్గానికి వ్యతిరేకంగా పెక్కు అనుమానాలు సృష్టించినట్టు కాగలదని శ్రీ ఎ. పి. జెయిన్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈప్రశ్నకు సరియైన సమాధానం ఇవ్వకపోవడం మంచిదికాదని ఆయన అన్నారు,

ఈ విషయంలో పాకిస్తాన్‌హైకమిషన్ రెండవ కార్యదర్శికి సంబంధం వున్నట్టు శ్రీ ముఖర్జీ తనవివేదికలో ఎక్కడ సూచించలేదని శ్రీ అహ్మద్ వివరించారు.

ఎప్పుడయినా సరే పాకిస్తాన్‌తో సంబంధంవున్న ఉద్యోగుల చర్యల నరికటడానికి ప్రభుత్వం తగిన ప్రయత్నాలు చేస్తున్నదా అని డాక్టర్ మహావీర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వం ఈ విషయంలో తగిన శ్రద్ధగా వ్యవహరిస్తున్నదని. మంత్రి చెప్పారు.

'ప్రదర్శనలకు జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్. వారు బాధ్యులు'

రాజ్యసభలో మంత్రి ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2— సోవియెట్ ఉప్పుతాదికార ప్రతినిధివర్గం రాంచీలోని భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌ను సందర్శించడానికి వచ్చినపుడు అక్కడ ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి కారకులు జనసంఘ్, రాష్ట్రీయ స్వయంసేవక్ దళ్ వారని పారిశ్రామికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలిఅహ్మద్ నేడు రాజ్యసభలో ఆరోపించారు.

కర్మాగారం సందర్శించడానికి సోవియెట్ ప్రతినిధివర్గం రాకకు దీనికి ఎట్టి సంబంధం లేదని ఆయన అన్నారు.

ఈ ప్రదర్శనలు సోవియెట్ ప్రతినిధి వర్గానికి వ్యతిరేకంగా జరిగినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకాదని దీనిని వివరించడానికే తాను ఈ ప్రకటన చేస్తున్నానని మంత్రి చెప్పారు,

ఇండో-అమెరికన్ సహకారం పట్ల నిక్సన్ వైఖరి

చెస్టర్ బౌల్జ్ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2—ఇండో-అమెరికన్ సహకారానికి రిచర్డ్ నిక్సన్ ప్రభుత్వం కూడా "అధిక ప్రాధాన్యం" ఇవ్వగలదని తాను విశ్వసిస్తున్నట్టు ఇండియాలోని అమెరికారాయబారి చెస్టర్ బౌల్జ్ పేర్కొన్నారు.

"అమెరికన్ రిపోర్టు" కాలం సంచికలో ఒక వ్యాసం వ్రాస్తూ రిచర్డ్ నిక్సన్ లోగడ పెక్కుసార్లు ఇండియా సందర్శించారని, రెండు సంవత్సరాల క్రితం ఇండియావచ్చినప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో పలువదమైన సంభాషణలు జరిపారని ఆయన అన్నారు.

వియత్నాం సమస్యను గురించి ప్రస్తావిస్తూ జాన్సన్ ఎదుర్కొంటున్న చిక్కులనే నిక్సన్ కూడా ఎదుర్కోవలసి వుంటుందని బౌల్జ్ చెప్పారు.

'విద్యా విధానంలో తరచు మార్పులవల్ల ఒరిగేదేమిటి?'

గుంటూరు విద్యార్థి మహాసభలలో మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, డిసెంబరు 2—

విద్యా విధానంలో తరచు మార్పులు తేవడం శోచనీయమని, అందువల్ల ఒరిగేది ఏమిటని, విద్యా ప్రమాణాలు నాశనం కావా? అవి నేటి ఉదయం ఇక్కడ మంత్రి శ్రీ కె. వి నారాయణరెడ్డి ప్రశ్నించారు

విద్యార్థి కాంగ్రెసు రెండవరోజు సభకు మంత్రి నారాయణరెడ్డి అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించవలెనని, పరిస్థితులను అవగాహనం చేసికొని విద్యావిధానాన్ని రూపొందించవలెనని. రాజ్యాంగంలోని మూలసూత్రాలను అర్థం చేసికొని ఆర్థిక అసమానతలను తొలగించడానికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టవలెనని అభిలాషించాడు.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ కాసాని వెంకటరత్నం సభను ప్రారంభిస్తూ కమ్యూనిస్టుపార్టి విద్యార్థులను రాజకీయరంగంలోకి దించే ఉద్దేశం కాంగ్రెసు సంస్థకు కాని, ప్రభుత్వానికి కాని లేనేలేదని పక్కాచేశారు.

విద్యార్థులు దేశకాల పరిస్థితులను గమనించడం అవసరమని. వారి న్యాయమైన కోర్కెలను నెరవేర్చడమే కాంగ్రెసు లక్ష్యమని శ్రీ కాసాని అభిలాషించారు.

రాష్ట్ర కాంగ్రెసు అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ జి. సి. కొండయ్య ఉపన్యసిస్తూ రాజకీయాలకు విద్యార్థులు దూరంగా వుండాలనడం స్వార్థపూరితమైన రాజకీయ వాదమే అని స్పష్టీకరించారు దేశంలో రాజ్యాంగ వ్యవస్థ ఉంటుందో. లేదుగదుంటే అని విద్యార్థులు. యువకులు ఆలోచించవలెనని అయన చెప్పారు.

శ్రీ జి. సి. కొండయ్య తమ ప్రసంగంలో ఇంకా ఈ కింది విధంగా అన్నారు: "ప్రజాస్వామ్యాన్ని అధికార సాధనకోసం వినియోగించుకోవచ్చునా? విప్లవాల ద్వారా ప్రభుత్వాలను పడగొట్టే పని మనకురాదు. అయితే, ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో కులవ్యవస్థే కాని, ప్రభుత్వంలేదు. అనేక పంచాయతీ వ్యవస్థ వల్ల ప్రజాస్వామ్యం దెబ్బ తింటున్నది. విద్యావిధానాన్ని మూడు రోజుల కొకసారి ఎందుకు మారుస్తున్నారో అర్థం కాదు. విద్య వృత్తి కోసమేకాదు, జీవనం కోసం."

సభలో శ్రీయుతులు ఎస్. కె. ఆచార్య, కె. హనుమన్. ఎస్. వి. రమణ. ఎం. జనార్దనరావు పి దర్శారావు, ఎం. శ్రీనివాసరాయణ, టి.వి. శర్మ, కొమ్మినేని సీతారామయ్య, అర్తోట రత్నకవి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

అహూతులను, ప్రతినిధులను శ్రీ జి. రాధాకృష్ణమూర్తి తొలుత స్వాగతం పలికారు.

శిక్షణ పొందుతున్న ఎన్. సి. సి. కేడెట్ మృతి

శిక్షణ విమానం పడిపోయిన ఫలితంగా

నాగపూర్, డిసెంబర్ 2—ఎన్. సి. సి. వైమానిక శాఖకు చెందిన 19 ఏళ్ళ కేడెట్ హెచ్. ఎస్. దావన్ సోలోగా విమానాశ్రయంలో తన శిక్షణ విమానానికి ప్రయాణం సుదీర్ఘంగా చురుకుగా సాగింది.

ఒయలుదేరిన కొన్ని నిమిషాలలోనే శిక్షణ విమాన అదు పంచం అదుగుల ఎత్తు నుంచి పడిపోయింది.

విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం పంపారు.

కొయంబత్తూర్ డిసెంబర్ 2—రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో శీతీస్తున్న ఆహార పరిస్థితి గురించి చర్చించడానికి వెంటనే రాష్ట్ర శాసనసభ అత్యవసర సమావేశం జరిపాలని మద్రాసు అతివాద కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ అన్నాదురైకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఇండియాకు పశ్చిమ దేశాల ఆర్థిక సహాయం

రిచర్డు నిక్సన్ అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత మాత్రమే స్పష్టం కాగలదట

ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబర్ 2—ఇండియాకు విదేశ సహాయం ఎంత లభించేదీ వచ్చే జనవరిలో రిచర్డ్ నిక్సన్ అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత మాత్రమే స్పష్టం కాగలదని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు చెప్పారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంట్ సభ్యుల సంప్రతింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియాకు అమెరికా 90 కోట్ల డాలర్ల మేరకు సహాయం చేయాలని ఇండియా సహాయక దేశాల సంస్థ నిర్ణయించినదని ఆయన వెల్లడించారు.

వతి ఏడాది నూరు కోట్ల డాలర్ల విదేశ సహాయం లభిస్తుందని, అందులో 50 కోట్ల డాలర్ల విదేశ ఋణాలను తిరిగి చెల్లించడానికి పోగా, 50 కోట్ల డాలర్లు నికరంగా వుంటుందని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రపంచం బ్యాంకు అధ్యక్షుడు రాబర్ట్ మెక్‌నమారా ఇండియా పర్యటనను గురించి ప్రస్తావిస్తూ తాము మామూలు సరళిలో చర్చలు జరిపామని సహాయానికి సంబంధించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఏవీ ప్రస్తావనకు రాలేదని ఆయన అన్నారు.

ఇండియా అవసరాలను తీర్చడంలో ప్రపంచ బ్యాంకు తన పాత్ర నిర్వహించగలదని మెక్‌నమారా ఇచ్చిన హామీని ఆయన ఈ సందర్భంలో సభ్యుల దృష్టికి తీసుకొనివచ్చారు.

కూడికలు, అంతకంటె లోపు కమలాలున్న వారందరిని ప్రొక్యూర్‌మెంట్ నుంచి మినహాయించాలన్న కమ్యూనిస్టుల సూచనను మద్రాసు ప్రభుత్వం ఆమోదించడాలదని మంత్రి శ్రీ మధి ఆళగన్ ప్రకటించారు

పెత్తందారు

"ఉగ్రవాది"



వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారం

రష్యా తగు చర్యలు గైకొనవలసివున్నదని అమెరికా విదేశాంగ మంత్రి ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 2—

వియత్నాంలో శాంతి స్థాపనకు పారిస్‌తో ఒప్పందం కుదరడానికి వీలుగా ఎట్టి జాప్యం లేకుండా రష్యా తగు చర్యలు గైకొనాలని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నిన్న స్పష్టంచేశారు.

వియత్నాంలో శాంతి స్థాపనకు తాము కార్యక్రమాల కృషి చేయుచున్నదని రష్యా ప్రకటించడానికి వాగ్దానం చేసినదని టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పాడు.

వియత్నాంలో శాంతి సాధనకు రష్యా కొత్తగా కృషిచేస్తున్న సూచనలు ఏమైనా కలవా? అని ప్రశ్నించగా "నేను ఖచ్చితంగా చెప్పజాలను" అని ఆయన సమాధానం చెప్పారు.

రస్క్ ఇంకా ఇలా అన్నారు.

"ఉత్తర వియత్నాంపై విమాన దాడులకు స్వస్తి చెప్పవలసిందిగా హో చి మిన్ యూనియన్ దాలా కాలంగా ఒత్తిడి తీసుకొని వచ్చింది. ఇప్పుడు మేము విమాన దాడులను నిలిపించాము. అందుకు అనుగుణంగా తగు చర్యలు గైకొనవలసిన బాధ్యత ఇప్పుడు రష్యాపై వున్నది.

నిక్సన్ అధ్యక్షత వహించి స్వీకరించే కాలికి వియత్నాంలో పోరాటం తగ్గడానికి పారిస్ శాంతి చర్చలు తోడ్పడగలవని తాను ఆశిస్తున్నట్టు రస్క్ చెప్పారు.

పారిస్ శాంతి చర్చలలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి వర్గం పోరాటం ఏదో ఒక విధంగా తగ్గడానికి కృషి చేయగలదని తాను ఆశిస్తున్నట్టు చెప్పారు.

క్రిస్మస్‌నాటికి వియత్నాంలో యుద్ధ విరమణ జరిగితే అమెరికా సంతోషించగలదని ఆయన అన్నారు.

పారిస్ శాంతి చర్చలు రెండేళ్ళపాటు కొనసాగగలవని మీరు భావిస్తున్నారా? అని ప్రశ్నించగా, "నాకు తెలియదు. ఏమైన అద్భుతం అనియాలో శాంతి నెలకొనడమే మన ఆకాంక్ష" అని ఆయన బదులు చెప్పారు.

శాంతి చర్చలు జయప్రదంకావడంలో ప్రధానమైనది ఉత్తర వియత్నాం బలప్రయోగాన్ని విరోధించగలదా, లేదా అన్నదేనని రస్క్ అన్నారు.

సైగాన్ సమీపంలోని అమెరికా స్థావరాలపై గెరిల్లాల దాడులు

సైగాన్, డిసెంబర్ 2— సైగాన్‌కు 26 మైళ్ళ వాయవ్య దిశగావున్న అమెరికన్ స్థావరాలపై నిన్న తెల్లవారుజామున 400 మంది వియత్కాంగ్ గెరిల్లాలు దాడిజరిపారని, 33 మంది గెరిల్లాల మృతదేహాలను అక్కడవదలి పారిపోయారని అమెరికా సైనికప్రతినిధి నిన్న చెప్పారు.

ఈ దాడిలో 23 మంది అమెరికన్ సైనికులు గాయపడినారని, ఎవరూ చనిపోలేదని ఆయన వివరించారు.

అమెరికా బి-52 విమానాలు నిన్న వియత్కాంగ్ గెరిల్లా స్థావరాలపై 30 టన్నుల బాంబులు వేసినట్టు అమెరికా ప్రతినిధి చెప్పారు.

హారిమన్ తన పదవికి రాజీనామా చేయగలరట

పారిస్, డిసెంబర్ 2— రిపబ్లిక్ నిక్సన్ అధ్యక్షత వహించి స్వీకరించిన తర్వాత పారిస్ శాంతి చర్చలలో అమెరికా ప్రతినిధివర్గం నాయకత్వంనుంచి తాను విరమించుకొనగలనని అవెరెల్ హారిమన్ చెప్పాడు.

జనవరి 20 వ తేదీ తర్వాత కూడా మీరు ఈ పదవిని కొనసాగిస్తారా? అని ప్రశ్నించగా, అధ్యక్ష పదవిని నిక్సన్ స్వీకరించిన తర్వాత తన సొంతపనిపిని వియమించుకొన గలరని తాను భావిస్తున్నట్టు చెప్పాడు.

హారిమన్ వాషింగ్టన్‌కు బయలుదేరడానికి ముందు అక్కడి విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ పైవిధంగా చెప్పాడు.

400 మంది అమెరికన్ సైనికుల మృతి

హాంకాంగ్, డిసెంబర్ 2— గత గురువారంనాడు వియత్కాంగ్ దళాలు ఆకస్మికంగా జరిపిన దాడులలో 400 మంది అమెరికన్ సైనికులు మరణించినట్టు ఉత్తర వియత్నాం నిన్న పేర్కొన్నది.

టెన్త్ రాష్ట్రంలో జరిగిన దాడులలో అమెరికాకు ఎక్కువ నష్టాలు సంభవించినట్టు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ పేర్కొన్నది.

సైగాన్ ప్రతినిధివర్గం నాయకుడుగా ఫామ్‌దాంగ్‌లామ్

వియత్నాం సమస్యపై నిష్పక్షపాత ప్రాతిపదికపై జరగనున్న చర్చలో సైగాన్ ప్రతినిధివర్గానికి ఫామ్‌దాంగ్‌లామ్ నాయకత్వం వహించగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ విషయమై ప్రెసిడెంట్ గుయెన్‌వాన్ థియూ త్వరలో ఒక ప్రకటన చేయగలరని అనుకుంటున్నారు.



విజయవాడలో ఆదివారంనాడు కేంద్రమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు వయదక్షుకు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

లియుషావ్‌చీపై పీకింగ్ రేడియో ఆరోపణలు

చైనా సైన్యాన్ని చాంకైషేక్‌కు అప్పగించడానికి యత్నించాడట

హాంకాంగ్, డిసెంబర్ 2— చైనా అంతర్యుద్ధం సమయంలో చైనా ప్రజావిమోచన సైన్యాన్ని చాంకైషేక్‌కు అప్పగించడానికి లియుషావ్‌చీ యత్నించినట్లు పీకింగ్ రేడియో నిన్న ఆరోపించింది.

ఒక సైనిక సంస్థ రూపొందించిన వ్యాసంలో లియుషావ్‌చీ అమెరికాసామ్రాజ్యవాదులకు, కొమిన్‌టాంగ్‌కు "విశ్వాసపాత్రమైన బిడ్డ" అని విమర్శించాడు.

చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కొమిన్‌టాంగ్‌లో చేరాలని ఆయన వాదించినట్టు ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

గుయానాలో 17 మంది ప్రతిపక్ష సభ్యులు అరెస్టు

జార్జిటౌన్, డిసెంబర్ 2— ప్రధాని బర్నహామ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి కుట్రచేస్తున్నారన్న ఆరోపణలపై దర్యాప్తు సందర్భంలో నిన్న రాత్రి వరకు 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు కాబడిన వారందరూ ప్రతిపక్షమైన పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందినవారు.

వెనెజులా దౌర్జన్య సంస్థతో కలసి వీరు ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి, డిసెంబర్ 16వ తేదీన జనరల్ ఎన్నికలు జరగకుండా చేయడానికి కుట్ర జరుపుతున్నట్టు ఆరోపించబడింది.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ కుమారుడు కెప్టెన్ జోహార్‌ఖాన్ నేపాల్ ప్రభుత్వం ఆహ్వానంపై ఒకటవ తేదీన ఖట్మండూ వచ్చాడు.

జోర్డాన్ భూభాగంపై ఇజ్రాయెల్ సేనల దాడి

ఒక రోడ్డు వంతెనను, రైలు వంతెనలను ధ్వంసం చేసినట్టు టెల్ అవీవ్ ప్రకటన

టెల్‌అవీవ్, డిసెంబర్ 2—

ఇజ్రాయెల్ సేనలు నిన్న జోర్డాన్ భూభాగంలో ప్రవేశించి అమ్మాన్‌కు అఖాబ్‌తో కలిపేరోడ్డు, రైలు వంతెనలను ధ్వంసం చేసినట్టు నిన్న ఇక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

లక్సర్‌కు సమీపంలో ఈజిప్టు భూభాగములో కూడా ఇట్టి దాడి జరిగిట్టు ఆ ప్రకటలో పేర్కొన్నారు.

అరబ్ గెరిల్లాల విద్రోహ చర్యలను ప్రతిఘటించడానికి ఈచర్యలు గైకొన్నట్టు ఆయన చెప్పారు.

ఇజ్రాయెల్ సేనలు నిన్న జోర్డాన్ భూభాగంలో కూల్చివేసిన వంతెనలు యుద్ధ పరిమణ శ్రేణికి 60 కిలో మీటర్ల దూరంలో నున్నట్టు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఒక ప్రకటన స్పష్టంచేసింది.

గత శుక్రవారం రాత్రి అరబ్ గెరిల్లాలు ఇజ్రాయెల్ పట్టణాలపై 151 సార్లు రాకెట్లు ప్రేల్చినట్లు పేర్కొన్నారు.

ఈ వంతెనలలో ఒకటి అమ్మాన్ నుంచి అఖాబ్ వెళ్ళే రహదారిపైది కాగా రైలు వంతెన అమ్మాన్ నుంచి మాన్‌కు వెళ్లే రైలుమార్గంపై వున్నది.

అరబ్ గెరిల్లాలను జోర్డాన్ అధికారులు బలపరుస్తున్నారని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

జోర్డాన్ నది మీదుగా జోర్డాన్, ఇజ్రాయెల్ సేనలమధ్య పెద్దఎత్తున కాల్పులు జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నవి.

"విచ్ఛిన్నకర శక్తుల నెదిరించి పోరాడాలి"

దేశ ప్రజలకు ప్రధాని ఉద్బోధ

చండీఘర్, డిసెంబర్ 2— దేశాన్ని బలహీన పరచడానికి ప్రయత్నిస్తున్న విచ్ఛిన్న శక్తుల నెదిరించి పోరాడాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలోని బరార్‌వద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజలు విదేశ ప్రమాదాల గురించి శ్రద్ధ వహించడమేకాక దేశ సమైక్యతను దెబ్బతీసే విచ్ఛిన్నకర శక్తుల నెదిరించి పోరాడాలని అన్నారు.

దేశంలో ప్రజలు ఐకమత్యంతో మెలగాలని, అన్ని మతాలవారు, వర్గాలవారు శాంతియుత వాతావరణంలో కలసిమెలసి జీవించాలని ఆమె ఉద్బోధించారు.

"గత మూడు సంవత్సరాలలో ఎదురయిన గడ్డు స్థితిని దాటి దేశ ఆర్థిక స్థితి పురోగమిస్తున్నది. దేశ ప్రగతికి భారతీయులందరు కలసికట్టుగా పని చేయడం వారి విధి" అని ఆమె అన్నారు.

"ఇటీవల సంభవించిన దుర్భిక్షం, వరదలు, ఆహార ధాన్యాల కొరతవంటి చిక్కు సమస్యలను ప్రజలు ధైర్యంగా ఎదుర్కొన్నారు. అదే దుర్బల దేశమయినపక్షంలో ఈ ఇబ్బందులను గడచిగట్టెక్కి గలిగేది కాదు." అని శ్రీమతి గాంధి వివరించారు.

గాంధీజీ, నెహ్రూవంటి నాయకుల కలను యదార్థంచేయడానికి ప్రతిభారతీయుడు తన కర్తవ్యాన్ని గుర్తించి పనిచేయాలని ఆమె అన్నారు. దేశాన్ని ముందుకు నడిపించడంలో యువకులు వెనుకంజ వేయరన్న విశ్వాసం తనకున్నట్టు ఆమె వెలిబుచ్చారు.

చౌక ధరలకు మందుల సరఫరా

చండీఘర్ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచన

చండీఘర్, డిసెంబర్ 2— మందుల ఉత్పత్తిని పెంచాలని, ప్రజలందరకు చౌక ధరలలో వాటిని సరఫరా చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్న ఇక్కడ పేర్కొన్నారు.

చండీఘర్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్య విద్యా, పరిశోధన సంస్థ భవనాల "బి" బ్లాకుకు ప్రారంభోత్సవంచేస్తూ ఆమె పూర్వకాలంలో రాజులు భద్రత నిమిత్తం కోటలు బురుజులు నిర్మించేవారని, ఈనాడు అదునాతన ఆస్పత్రులు మనుషులకు భద్రత కల్పిస్తున్నాయని అవే "ఆరోగ్య సంరక్షకులుగా" పనిచేస్తున్నాయని అన్నారు.

వైద్యానికి సంబంధించి ప్రజలలో బ్రహ్మాండమయిన మార్పువచ్చింది. మందులకు, ఇంజక్షన్లకు గ్రామస్థులలో గిరాకీ పెరిగింది. అయితే ఎక్కువ ఆస్పత్రులలో తగిన మందులు లభించడం లేదు అని ఆమె అన్నారు.

నర్సింగ్ కాలేజికి, ఇతర వైద్య విద్యాలయాలకు వసతి కల్పించే ఈ బ్లాకును శ్రీమతి గాంధి దేశంలోని యువతరం వారికి అంకితం చేశారు.

పాకిస్తాన్ దుండగుల అక్రమ ప్రవేశం

ఇప్పటికీ కొనసాగుతున్నదని శ్రీ బాజ్‌పాయ్ హెచ్చరిక

బోర్డాట్, డిసెంబర్ 2— జనసంఘ్ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ బాజ్‌పాయ్ మొన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, మన భూభాగంలోకి పాకిస్తాన్ దుండగుల అక్రమ ప్రవేశం ఇంకా కొనసాగుతూనేవున్నదని పేర్కొన్నారు.

ఒకసారి వచ్చివెళ్ళిన పాకిస్తాన్ దుండగులు అస్సాం ప్రాంతంలో తిరిగి ప్రవేశించారని, ఇది ఆ ప్రాంత రక్షణకు తీవ్ర ప్రమాదంగా పరిణమించే అవకాశం వున్నదని ఆయన అన్నారు.

అస్సాం ప్రదేశ్ జనసంఘ్ అయిదవ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది.

ఇండియాలో అంతర్భాగంగా వుండడానికి పమ్మతించనిపక్షంలో అస్థాన నాగాలతో సంప్రతింపులు కొనసాగించరాదని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని శ్రీ బాజ్‌పాయ్ సమర్థించారు.

క్యూబాలో అమెరికన్ విమానం దించివేత

హవానా, డిసెంబర్ 2— మియామీనుంచి టెక్సాస్ వెళుతున్న అమెరికన్ బోయింగ్ 720 జెట్ విమానాన్ని నిన్న క్యూబాలో బలవంతంగా దించివేశారు. ఇందులో 45మంది ప్రయాణీకులు వున్నారు. విమానంలోవున్న ఒక వ్యక్తి పైలెట్‌ను తుపాకితో బెదరించి క్యూబాలో దించివేయవలసిందిగా ఆదేశించారు.

శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్‌కు ఢిల్లీలో సన్మానం

84వజన్మదినోత్సవసందర్భంగా

న్యూఢిల్లీ, డిసెంబర్ 2— మహాత్మా గాంధి పట్నిహిత సహచరుడు శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్‌కు ఆయన 84వ జన్మదిన సందర్భంగా నిన్న సన్మానం జరిగింది.

ఆ సందర్భంగా ఒక ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కాకాసాహెబ్, మత, సాంఘిక సమైక్యత సాధించనిదే దేశ పురోభివృద్ధి సాధ్యంకాదని పేర్కొన్నారు.

వివిధ మతాల మధ్య ఐక్యమత్యం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాకాసాహెబ్ అధ్వర్యం క్రింద వివిధ రాష్ట్రాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాంఘిక, రాజకీయ కార్యకర్తలు దేశ సమైక్యతకు, మత సామరస్యానికి కృషి చేయాలని నిర్ణయించారు.

తమ కార్యకలాపాలను సమన్వయపరచే నిమిత్తం వారు ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ మాధవదాస్, కార్యదర్శిగా శ్రీ రవీంద్ర కేల్కర్ ఎన్నికయారు.

విశాఖపట్నం రేవులో మత్స్య పరిశ్రమాభివృద్ధి

అంతర్జాతీయపు బ్యాంకి నిపుణులచే 144 లక్షల పథకం రచన

అసెంబ్లీలో మంత్రి శ్రీ సత్యనారాయణరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 2—

పునర్నిర్మాణ కృషికి, అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడే అంతర్జాతీయపు బ్యాంకి నిపుణుల బృంద మొకటి ఇటీవల విశాఖపట్నం సందర్శించి, రేవువద్ద లోతు సముద్రంలో మత్స్య పరిశ్రమను పెంపొందించడానికి ఒక పథకాన్ని సిద్ధంచేసినట్టు నేడు అసెంబ్లీలో ఎక్సయిజ్, మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు తెలియజేశారు.

మంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ పథకం ప్రకారం వలలై పడవలు నాలుగేళ్ళపాటు పని చేయగలవని, చేపలు గిడ్డంగులు, ఇతరతీర సంబంధమైన సౌకర్యాలు ఏర్పడగలవని మంత్రి తెలియజేశారు.

ఈ పథకానికి మొత్తం 144 లక్షలు ఖర్చు అవుతుందని, అందులో విదేశమారక ద్రవ్యభాగం 53.02 లక్షలని ఆయన ప్రకటించారు.

ఖాదీ పరిశ్రమలలో సాంకేతిక పరిశోధన అవసరమని శ్రీ మురార్జీ ప్రకటన

రాజకోట, డిసెంబర్ 2— తక్కిన అన్ని పరిశ్రమలలోవలె ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమలలో కూడా సాంకేతిక పరిశోధన అవసరమని. అట్టి పరిశోధనకు ప్రభుత్వం తన్నుక సహాయం చేయగలదని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఇక్కడ హామీఇచ్చారు.

ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ ఏర్పాటు చేసిన ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమలలో సాంకేతిక విషయాలకు సంబంధించిన "సరంజం సమ్మేళన్"కు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

"గాంధీజీ సంప్రదాయకమైన చరఖాను ప్రచారంచేయడంతో తృప్తిపడలేదు. ఉత్పత్తి పెంచేవిధంగా దానిని అభివృద్ధి పరచాలని ఆయన కోరారు. ఉత్తమమైన చరఖా తయారుచేసినవారికి లక్ష రూపాయల బహుమతి కూడా గాంధీ ప్రకటించారు" అని శ్రీ దేశాయ్ వివరించారు.

సంప్రదాయసిద్ధమైన నేర్పును కూడా కాపాడాలని శ్రీ దేశాయ్ అన్నారు.

మదరాసు గవర్నమెంటు లాటరీ టికెట్టు ఒకటి రు. 1-20.

డ్రా తేది: 20-12-68

కేరళ గవర్నమెంటు లాటరీ టికెట్టు ఒకటి రు. 1-20.

డ్రా తేది: 14-12-68

మనియార్డరు ఇంగ్లీషులో వ్రాసి క్రింది అడ్రసుకు పంపండి

C. GANAPATHY,
Aryanallur Street,
SHENCOTTAH,
(Madras State).

జవాన్‌లను జ్ఞాపకముంచుకొనండి

మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కొరకు సైనిక దళాల పతాక దినోత్సవం (డిసెంబర్ 7) నాడు ధారాళంగా విరాళాలివ్వండి.

అణ్వస్త్రరాకెట్ల పరిమితిపై శిఖరాగ్ర సమావేశం

అమెరికా, రష్యాల మధ్య జరిగే అవకాశం లేకపోలేదని రస్క్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 2—

అణ్వస్త్ర రాకెట్లను పరిమితంచేసేవిషయమై ప్రెసిడెంట్ జాన్సన్, సోవియెట్ నాయకుల శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలు లేకపోలేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ చెప్పారు.

ఆయన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అట్టి సమావేశానికి ప్రస్తుతం ఎట్టి ప్రతిపాదన లేకపోయినప్పటికీ, శిఖరాగ్ర సమావేశంజరిగే అవకాశం లేదని తాను చెప్పజాలనని అన్నారు.

రిపబ్లిక్ నిక్సన్ అధ్యక్షత వహించడానికి ముందుగానే అణ్వస్త్రాల పరిమితి విషయమై ఒక ఒప్పందం చేసుకొనాలని జాన్సన్ ప్రభుత్వం ఆతురత చెందుతున్నట్టు ఆయన చెప్పారు.

ఈ విషయంలో జనవరి 20 తేదీకి ముందుగా కొంత అభివృద్ధిని సాధించగలమని తాను ఆశిస్తున్నట్టు ఆయనచెప్పారు. అయితే రష్యాతో చర్చలు ఎప్పుడు ప్రారంభమయ్యేది ఇప్పుడే చెప్పజాలమని ఆయన తెలియజేశారు.

చెకోస్లొవాకియాలో రష్యా జోక్యం వాస్తవమైన దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినగలవని వారు ముందుగా గుర్తించవలసినదని ఆయన అన్నారు.

పెద్ద పోరాటానికి సోవియెట్ యూనియన్ సిద్ధంగా వున్నట్టు తాను భావించడం లేదని ఆ న అన్నా .

రుమేనియాపై రష్యా దాడి ప్రమాదం

రుమేనియాపై రష్యా దాడి చేసే ప్రమాదం కలదా? అని ప్రశ్నించగా అలా జరిగితే చెకోస్లొవాకియాలో జోక్యం చేసికొనడింపల్ల కలిగిన నష్టకంటె రష్యాకు ఎక్కువనష్టం వాటిల్లగలదని రస్క్ చెప్పారు.

కమ్యూనిస్టు దేశాలతోసహా విదేశాల స్వాతంత్ర్యాలకు భంగం వాటిల్లినప్పుడు అమెరికా ఆందోళనచెందకుండా వుండజాలదని రస్క్ స్పష్టంచేశారు.

పశ్చిమ ఆసియా సమస్యకు శాంతియుత పరిష్కారం కుదిరినప్పుడు పశ్చిమ ఆసియా దేశాలకు ఆయుధ సహాయంపై పరిమితిని రష్యా అంగీకరించగలదని తాను విశ్వసిస్తున్నట్టు రస్క్ చెప్పారు.

పశ్చిమ ఆసియాలో బారింగ్ చేస్తున్న శాంతి కృషిని బలపరచాలని రిపబ్లిక్ నిక్సన్ భావిస్తున్నారనడంతో తనకెట్టి సందేహం లేదని రస్క్ అన్నారు.

కుటుంబనియంత్రణ దశవర్ష ప్రణాళిక

జనాభా వార్షిక పెరుగుదలను వెయ్యి నుంచి 23కు తగ్గించడం లక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2— 1978-79 నాటికి అంతం కాగల కుటుంబనియంత్రణ దశవార్షిక ప్రణాళికను కేంద్రం రూపొందించింది.

కాలనిర్ణయంతోపాటు లక్ష్య నిర్ణయంతో నిర్ణయించబడిన ఈ ప్రణాళిక అంతమయ్యే నాటికి 1000 మంది జనాభా వార్షిక పెరుగుదలను 23కు తగ్గించాలని లక్ష్యం.

ఈ ప్రణాళిక స్టెరిలైజేషన్లకు, గర్భకోశంలో ఇమిడే నిరోధకాలు, ఇతర నిరోధక సాధనాలకు వార్షిక లక్ష్యాలను ఏర్పరుస్తుంది. కేంద్ర సంస్థాయి నుంచి గ్రామ స్థాయివరకు ఈ లక్ష్యాలను సాధించడానికి సమగ్రమైన వ్యవస్థ ఏర్పరుతుంది వివరాలు రూపొందించ బడుతున్నాయి

జోర్డాన్ పట్టణంపై ఇజ్రాయెల్ కాల్పులు: నల్గురి మరణం

జోర్డాన్ పట్టణం ఇర్బిద్‌పై ఇజ్రాయెల్ సైనికులు కాల్పులు జరపగా నలుగురు మరణించినట్టు అమ్మాన్‌లో నిన్న రాత్రి ప్రకటించారు.

ఈ సందర్భంలో ఇర్బిద్‌లో ఒక పట్టణం ధ్వంసమైనదని కూడా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జోర్డాన్‌లో రెండు వంతెనలు విధ్వంసం

టెల్‌అవీవ్, డిసెంబర్ 2— ఇజ్రాయెల్ సేనలు నిన్న జోర్డాన్ భూభాగంలోకి ప్రవేశించి అమ్మాన్ నుంచి దక్షిణంగా వెళ్ళే రోడ్డుపై రెండు వంతెనలను ధ్వంసం చేసి తమ స్థావరానికి సురక్షితంగా తిరిగివచ్చినట్టు సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

డెడ్‌సీ ప్రాంతంలో సొడోమ్‌కు 60 కిలోమీటర్ల తూర్పుగా సరిహద్దును దాటినట్టు ఆయన వివరించారు.

రెండు ఇజ్రాయెల్ గ్రామాలపై జోర్డాన్ సైనికులు కాల్పులు జరిపిన ఫలితంగా తాము ఈ దాడి జరిపినట్టు కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ కాల్పులలో ఇజ్రాయెల్ సైనికులకు ఎట్టి నష్టాలు జరగలేదని పేర్కొన్నారు.

సింహళంలో తంతి, తపాలా శాఖ సిబ్బంది సమ్మె విరమణ

కొలంబో, డిసెంబర్ 2— సింహళంలో గత నాలుగోజులుగా తంతి, తపాలా శాఖ జరుపుతున్న సమ్మెను విరమించినట్టు సింహళం బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నిన్న అర్ధరాత్రి ప్రకటించింది.

ఈ సమ్మెలో పాల్గొంటున్న సంఘాలు వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలని సింహళం రేడియో కేంద్రం ఒక ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నది.

సమ్మెను విరమించి పనిలో తిరిగి చేరిన వారిపై ప్రభుత్వం ఎటిదర్య గైకొనదని శ్రీ జయవర్దనే హామీనిచ్చారు.

ఇతర ప్రభుత్వ శాఖలలో సమ్మె కొనసాగుతుంది.

ఆస్ట్రేలియాలో దావానలం: ఆరుగురి దుర్మరణం

సిడ్నీ, డిసెంబర్ 2— ఆస్ట్రేలియాలో నిన్న కొత్తగా చెలరేగిన దావానలంలో ఆరుగురు మరణించారు. 200 మంది గాయపడినారు. ఈ సందర్భంలో 120 ఇళ్ళు కూడా దగ్ధమైనవి.

ఈ మంటలను అదుపులోకి తీసుకొనివరడానికి సైనికులు, అగ్నిమాపక దళం వారు కృషి చేస్తున్నారు.

ఏజంట్లు కావలెను

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక, వారపత్రికలకు చందాలు కట్టి తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఈ దిగువ పోట్ల ఏజంట్లు కావలెను:

హుజూరాబాద్ — వరంగల్ జిల్లా
ఆలేరు — నల్గొండ జిల్లా
కడప — కడప జిల్లా
పిర్యూర్‌కాగజ్‌నగర్ — ఆదిలాబాద్ జిల్లా
పుట్నూర్ — ఆదిలాబాద్ జిల్లా
సిద్దిపేట — మెదక్ జిల్లా

పబ్లిక్ రిలేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి", విజయవాడ-2.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

ఎలక్ట్రిక్ ఫొటో స్టుడియోలో ఫొటోగ్రఫీ డార్కరూము పర్దా చేయగలిగిన ఆర్టిస్టు కావలెను. పనిచేసినమునుపటి జీతము ఇవ్వగలము. శ్రీ పారదీస్టుడియో, నందిగామ, కృష్ణాజిల్లా.

కోర్టు నోటీసు

కాళహస్తి డిస్ట్రిక్టు మునిసిఫ్‌వారి కోర్టులో

O. P. 1/1968.

జనరల్ నోటీసు

1. నెట్టం బేబియమ్మ, 2. నెట్టం అశోక కుమార్ మైనర్ గార్డియన్ తల్లి బేబియమ్మ- మనుబుదారులు

చిరినంబుదూరు గ్రామం-సత్యవేడు తాలూకా

పదరు నింబరులో మనుబుదారులు తేదీ 18-11-1966 న చనిపోయిన నెట్టం కన్నయ్యనాయుడు యొక్క సరియైన వారసులనని వారసత్వపు సర్టిఫికెట్టు యిప్పించవలసినదని కోరుతూ మనవు దాఖలు చేసికొనియున్నారు. ఈ విషయమై ఎవరికైనా ఆక్షేపణ ఉన్నయెడల తేదీ 6-12-68 న బుద్ధునగాని వకీలుద్వారా గాని ఈ కోర్టులో హాజరయి కోర్టువారితో మనవిచేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయము ఏకోక్షమందు విచారించి తీర్మానము జేయబడునని తెలియజేయబడినది.

కాళహస్తి, తేది 15-11-68. మనుబుదారుల అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

నెం॥ టి యస్. ఐ. /15/1968-69, పబ్లిక్ వర్క్సు కార్యాలయము, తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, రెడ్ హిల్స్-హైద్రాబాదు-4 ఆం॥ప్ర

పీటు వేసిన టెండర్లు రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్ల నుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (firms of Repute) నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి. సర్కిల్ చే సాయంత్రము 2-00 గంటలలోపు ఈ కింద యివ్వబడిన రేట్లు చేరే విధంగా ఆహ్వానింపబడినది.

టెండరు అదే దినము సాయంత్రము 3.30 గంటలకు తెరువబడును. కంట్రాక్టర్ల చే నిడుమింపబడిన ఏజెంట్లు రావచ్చును.

వరుస నెం	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	పనిపూర్తి చేయు కాలము	దరావత్తు రొక్కం	టెండరు పత్రముల విలువ	టెండరు స్వీకరించే తేది	టెండరు పత్రములు అమ్మకపు విలువలో తేదీలు	టెండరు పత్రములు దరఖాస్తుస్వీకరించే తేదీ	రిమార్కులు
1	మలిగిరిపేటవాగు ప్రాజెక్టు యొక్క కట్టకు చేను 0.70 నుంచి చేను 21.50 వరకు మట్టిపని, మలిగిరిపేట గ్రామము, సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా	L.S.	6నెలలు	రు3150/	రు 25.75	47-12-68	14-12-68 నుండి 20-12-68	7-12-68	
2	మలిగిరిపేట వాగు ప్రాజెక్టుయొక్క కట్టకు చేను 23.80 నుండి 46 వరకు మట్టిపని మలిగిరిపేట గ్రామము, సంగారెడ్డితాలూకా, మెదక్ జిల్లా	L.S.	6 నెలలు	6850/-	30.90	డిటో	డిటో	డిటో	
3	మలిగిరిపేట వాగు ప్రాజెక్టుయొక్క చేను 21.50 నుంచి 23.80 వరకు గండిమూయుట సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా	L.S.	6 నెలలు	3800/-	25.75	డిటో	డిటో	డిటో	
4.	మలిగిరిపేట వాగు ప్రాజెక్టు యొక్క తూము మరియు మత్తడినిర్మాణము సంగారెడ్డితాలూకా మెదక్‌జిల్లా	L.S.	6 నెలలు	2650/-	25.75	డిటో	డిటో	డిటో	
5.	మలిగిరిపేట వాగు ప్రాజెక్టుయొక్క కుడివైపు కాలువ చేను 0 నుంచి చేను 150 వరకు మట్టిపని మరియు క్రాస్ డ్రైనేజ్ వర్క్సు (C.C.D. works) సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా	L.S.	6 నెలలు	3000/-	30.90	డిటో	డిటో	డిటో	
6	మలిగిరిపేట వాగు ప్రాజెక్టు యొక్క కుడివైపు కాలువ చేను 150 నుంచి చేను 210వరకు మట్టిపని మరియు క్రాస్ డ్రైనేజ్ వర్క్సు (C.C.D. Works) సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా	L.S.	6 నెలలు	2100/-	30.90	డిటో	డిటో	డిటో	

1. టెండరుపైన ఇవ్వబడిన కాలములో ఆఫీసు పనిచేయు దినములలో సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి. సర్కిల్ హైద్రాబాదు నుండి తీసుకొనవచ్చును.
2. టెండరు యివ్వని పరిస్థితిలో కూడ టెండరు విలువలు తిరిగి ఇవ్వబడవు.
3. మూడవ రెమిటెన్స్ లేదా మెదక్ డివిజన్ బి. పి. వారి పేరున టెండరు షెడ్యూ

బి. డి. ఓ. అశ్రద్ధవల్ల ఏడు నెలలుగా జీతాలు అందని వైద్యసిబ్బంది

—అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 2—

గ్రామ వైద్యశాలలకు సబ్సిడీ మంజూరు చేసేవిషయంలో భారతీయ వైద్యశాఖ గుర్తుచేసే వరకు ఒక బ్లాక్‌డెవలప్‌మెంట్ అధికారి అలక్ష్యంచేసిన కారణంగా వైద్యశాల సిబ్బందికి ఏడు నెలలపాటు జీతాలు అందనిస్థితి ఏర్పడింది.

శ్రీ పి. వెంకటరెడ్డి అడిగిన ఒక అల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి నెల్లూరు జిల్లాలోని వెలిగండ్ల సమితి బి. డి. ఓ. సబ్సిడీకి ప్రతిపాదనను భారతీయ వైద్యశాఖకు పంపడంలో చేసిన ఆలస్యం కారణంగా ఆప్రాంతంలోని తొమ్మిదిగ్రామ వైద్యశాలలలోని సిబ్బంది జీతాలుగత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ముట్టలేదని తెలియజేశారు.

ఈ వైద్యశాలలలో ఎనిమిదింటికి ప్రభుత్వం ఇటీవలనే నిధులు విడుదల చేసినట్టు మంత్రి తెలియజేశారు. తొమ్మిదవ వైద్యశాలకు సంబంధించిన సబ్సిడీ ప్రతిపాదనలు ఇంకా బి.డి.ఓ. నుంచి అందవలసి వున్నదని ఆయన వెల్లడించారు.

సిబ్బంది జీతాలు చెల్లించడంలో జరిగిన ఆలస్యానికి బాధ్యుడయిన అధికారిపై ఏమి చర్య తీసుకొనబోతున్నారని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఆ విషయం పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినదని పేర్కొన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ భారతీయ వైద్యశాఖ పరిపాలన ఇప్పటి పరిస్థితులకు తగినట్టు లేదని సిబ్బంది జీతాల చెల్లింపులో ఆలస్యానికి ఇదే కారణమని అన్నారు.

రాష్ట్రంలో వున్న ఒకే ఒక హరిజన ముస్లిఫ్‌పై 32 వందలు దుర్వినియోగం చేశారన్న ఆరోపణపై జరుగుతున్న క్రిమినల్ విచారణను, ఉపసంహరించుకొనాలని, ఆయన సొమ్ము మొత్తం ఇప్పటికి చెల్లించివేశారు తమక ఇది సముచితమేనని అసెంబ్లీలో నేడు ఒక సభ్యుడు అభ్యర్థించారు.

సస్పెండ్ చేయబడిన ముస్లిఫ్ హరిజనుడయినందున దురుద్దేశంగా నరకబడిన సొమ్ము తిరిగి వసూలు చేయబడినందున ప్రభుత్వం అతనిపై వున్న కేసును ఉపసంహరించుకోవాలని ఆ సభ్యుడు కోరాడు.

హరిజనుడు కాని, హరిజనేతరుడు కాని క్రిమినల్ విచారణ అందరకు వర్తిస్తుందని రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు స్పష్టపరచారు.

హరిజన ముస్లిఫ్ డబ్బు దుర్వినియోగ పరచినందుకు సస్పెండ్ చేయబడినట్టు అయితే ఆయనను అరెస్టు చేయునట్టు మంత్రి శ్రీ కె. మునుస్వామికి తెలియజేశారు.

ఎం. ఎల్. ఏ. ఇంటిపై దాడి

స్పీకర్ నిర్ణయం వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 2— నల్లగొండ జిల్లాలో ఒక ఎం. ఎల్. ఏ. గృహంపై పోలీసులు జరిపిన దాడి ప్రభుత్వం తగిన కారణాన్ని తెలియజేస్తే తప్ప చట్టవిరుద్ధమైనదిగా కనిపిస్తున్నదని నేడు అసెంబ్లీలో స్పీకర్ శ్రీ వి. బి. సుబ్బారెడ్డి చెప్పారు.

తొమ్మండుగురు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై స్పీకర్ ఈ వ్యాఖ్యచేశారు.

ఒక ఎం. ఎల్. ఏ. శాసనసభ సమావేశంలో పాల్గొనడానికి వచ్చినప్పుడు నవంబరు 24 వ తేదీన ఆయన గ్రామంలోని ఇంటిపై పోలీసులు దాడిచేసినట్టు ప్రతిపక్ష సభ్యుల తీర్మానం ఆరోపిస్తున్నది.

ఈ తీర్మానంపై అసంపూర్తిగా జరిగిన చర్చలో న్యాయశాస్త్ర సంబంధమైన రెండు అంశాలు ఉత్పన్నమైనాయి. వారంటు లేకుండా అసెంబ్లీ సభ్యుని ఇంటిపై దాడి చేయడం చట్టసమ్మతమేనా అనేది ఒకటి. ఆ ఇంటిపై అర్ధరాత్రివేళ దాడి జరిగిన విషయం నిజమేనా అనేది రెండవది.

ఒక హత్యకేసులో ముద్దాయిగా వున్న వ్యక్తి దాగుకొని వున్నాడన్న సమాచారం తెలియగా ఎం. ఎల్. .. తండ్రి ఇంటిపై దాడి చేసినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

పోలీసులు దాడిచేసిన ఇంటియజమాని, మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఎన్. రాఘవారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన హత్య తన వూరుకు దాదాపు 30 మైళ్ళలోవున్న గ్రామంలో జరిగినట్టిదని, చంపబడిన వ్యక్తికి లేదా చంపినట్టు చెబుతున్న వ్యక్తికి తన పార్టీతో సంబంధం లేదని తెలిపారు.

తన ఇంటిపై దాడి జరపడంలోగల నిజమైన కారణాన్ని కప్పిపుచ్చడానికి చేసిన అద్భుత కల్పన ఇది అని, తన గ్రామస్థులను భయాపహులను కావించడమే దాడి అంతర్యమని ఆయన అన్నారు.

ఈ విషయమై తన నిర్ణయాన్ని స్పీకర్ వాయిదా వేశారు.

వామపక్ష ప్రజాస్వామిక శక్తులకు రాష్ట్ర మితవాద కమ్యూనిస్టుల విజ్ఞప్తి

జనసంఘం, స్వతంత్రపార్టీల ఆధిక్యతపై ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 2 — కనీస వ్యవధిలో సంఘటితం కావాలని రాష్ట్ర మితవాద కమ్యూనిస్టులు అతివాదులకు, వామపక్ష ప్రజాస్వామిక శక్తులకు పురోక విజ్ఞప్తి చేశారు.

వారి సమావేశం నిన్న ఇక్కడ ముగిసిన సందర్భంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

"కాంగ్రెసు దుష్పరిపాలన నుంచి జనించిన విరాశానిస్పృహల వాతావరణాన్ని అసమర్థం పట్టిస్తూ కొన్ని శక్తులు వ్యక్తిగత భీషణ కృత్యాలకు, అరాచక చర్యలకు పాల్పడినాయి. అటువంటి ప్రజాస్వామిక ఉద్యమానికి పెద్ద దెబ్బ.

"అటువంటి చర్యలు అభివృద్ధి చెందుతున్న ప్రజా పోరాటాల అవసరాలను పెడదోవ పట్టించడమే గాక ప్రజాకంటకులకు సాధనాలుగా ఉపయోగపడతాయి"

"ఈచర్యలను ప్రభుత్వం సాకుగా తీసుకొని పెద్ద పెట్టున భీకరకృత్యాలకు తూస్తాయి. కొన్ని ప్రాంతాలలో పోలీసులు అణచివేతలకు పాల్పడుతున్నారు" అని ఆ తీర్మానం పేర్కొన్నది.

ఆ తీర్మానంలో ఇంకా ఇలా వుంది:

"ఆందోళన కలిగించే రీతిలో మితవాద ధోరణులు పెరుగుతున్నాయి."

1967 ఎన్నికలలో శాసనసభలో ప్రాతినిధ్యాన్ని పెంచుకున్న స్వతంత్ర పార్టీ ఇప్పుడు పుంజుకొనాలనిప్రయత్నిస్తున్నది."

ఇటీవల గ్రాడ్యుయేట్ల నియోజక వర్గాలలో జనసంఘం సాధించిన విజయాలను, ఆ పార్టీ పెరుగుదలను హెచ్చరికగా తీసుకోవాలి.

ప్రమాదకరమైన హిందూమత భావన 'హిందూ జాతీయతా వాదం' ముసుగుతో వున్నది. ఈ వినాదం క్రింద జనసంఘం పెరుగుతున్నది.

"ముస్లింలలో గల భద్రత లేమిభావనను మతశక్తులు "ముస్లిములను వేరుపరిచేవే" భావాలను వారిలో వ్యాపింప చేయడానికి ఉపయోగించుకొంటున్నాయి."

"కాంగ్రెసు దుష్పరిపాలన నుంచి జనించిన విరాశానిస్పృహల వాతావరణాన్ని అసమర్థం పట్టిస్తూ కొన్ని శక్తులు వ్యక్తిగత భీషణ కృత్యాలకు, అరాచక చర్యలకు పాల్పడినాయి. అటువంటి ప్రజాస్వామిక ఉద్యమానికి పెద్ద దెబ్బ.

"అటువంటి చర్యలు అభివృద్ధి చెందుతున్న ప్రజా పోరాటాల అవసరాలను పెడదోవ పట్టించడమే గాక ప్రజాకంటకులకు సాధనాలుగా ఉపయోగపడతాయి"

"ఈచర్యలను ప్రభుత్వం సాకుగా తీసుకొని పెద్ద పెట్టున భీకరకృత్యాలకు తూస్తాయి. కొన్ని ప్రాంతాలలో పోలీసులు అణచివేతలకు పాల్పడుతున్నారు" అని ఆ తీర్మానం పేర్కొన్నది.

ఆ తీర్మానంలో ఇంకా ఇలా వుంది:

"ఆందోళన కలిగించే రీతిలో మితవాద ధోరణులు పెరుగుతున్నాయి."

1967 ఎన్నికలలో శాసనసభలో ప్రాతినిధ్యాన్ని పెంచుకున్న స్వతంత్ర పార్టీ ఇప్పుడు పుంజుకొనాలనిప్రయత్నిస్తున్నది."

ఇటీవల గ్రాడ్యుయేట్ల నియోజక వర్గాలలో జనసంఘం సాధించిన విజయాలను, ఆ పార్టీ పెరుగుదలను హెచ్చరికగా తీసుకొనాలి.

ప్రమాదకరమైన హిందూమత భావన 'హిందూ జాతీయతా వాదం' ముసుగుతో వున్నది. ఈ వినాదం క్రింద జనసంఘం పెరుగుతున్నది.

"ముస్లింలలో గల భద్రత లేమిభావనను మతశక్తులు "ముస్లిములను వేరుపరిచేవే" భావాలను వారిలో వ్యాపింప చేయడానికి ఉపయోగించుకొంటున్నాయి."

కేంద్రం అధీనంలోని సంస్థలపై పెట్టుబడి

కేంద్ర ఆర్థిక శాఖ సేట్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 — కేంద్ర ప్రభుత్వం అధీనంలోవున్న సంస్థలకు 1967 మార్చివరకు 2వేల 841 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టింది. 1966–67లో 2వేల 56 కోట్ల 90 లక్షల వ్యయం జరిగింది.

1966–67లో లభించిన లాభం 57 కోట్ల 80 లక్షలు.

1965–66లో వెయ్యి 613 కోట్ల 50లక్షలు పెట్టుబడి పెట్టగా 55 కోట్ల 90 లక్షల లాభం లభించింది.

ఈ విషయాలన్నీ నేడు లోకసభలో ఆర్థికశాఖ సేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ ఒక వ్రాతపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

సింహళ ప్రధాని బొంబాయి రాక

బొంబాయి డిసెంబర్ 2— సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో భండారునాయకే బోపాల్ నుంచి ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఇక్కడికు వచ్చారు. భారత దేశంలో వారం రోజులుపాటు అధికార హోదాలో పర్యటించే సందర్భంలో ఆయన ఇక్కడకు వచ్చారు.

(1వ పేజీ తరువాయి)

భయపెట్టడం విప్లవమార్గం కాదన్నారు. రివల్యూషనరీ కమ్యూనిస్టులు చేరాలని చెప్పి బదే దుర్మార్గాలను ఆయన ఖండించారు.

తెలంగాణా రక్షణలు, ఆ ప్రాంతానికి అన్యాయం అనే వినాదం విషయం ప్రస్తావించి, ఈ చెడులన్నిటికి కారణం ప్రభుత్వంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రాంతీయ కమిటీయేనని శ్రీ సుందరం చెప్పారు.

తెలుగు ప్రాంతాల ప్రజలపట్ల వారు గండికొడుతున్నారని ఆరోపించారు.

ఖమ్మం జిల్లాలో ఆంధ్ర ప్రాంతం వారికి వ్యతిరేకంగా విద్యార్థులు జరిపిన ప్రదర్శనలను ఆయన ఖండించారు. కాంగ్రెస్‌లోని ముఠా తగాదాలే యిందుకు కారణమని ఆరోపించారు.

చెరకు ధర సమస్య

రాష్ట్రానికి అధికారాలు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం వైముఖ్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 2—చెరకుధర విషయంలో ఏర్పడినప్రతిష్టంభనను తొలగించడానికి అవసరమైన అధికారాలు యివ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వం చేసిన సూచనను కేంద్రం ఆమోదించలేదని రెవిన్యూమంత్రి శ్రీ వి.బి. రాజు నేడు అసెంబ్లీలోచెప్పారు.

రాష్ట్రప్రభుత్వానికి అట్టి అధికారాలు యివ్వవలసిన అవసరం ప్రస్తుతం లేదని కేంద్రం అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు.

చక్కెర మిల్లుల యజమానులు నేడు ఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్ రామ్‌ను కలుసుకోవచ్చునని ఆయన అన్నారు.

ఈ సమస్యకు పరిష్కారం కనుగొనగలమని కేంద్రమంత్రి హామీనిచ్చినట్టు ఆయన తెలియజేశారు.

చెరకు ఉత్పత్తిదారులకు టన్నుకు వంద రూపాయలు గిట్టేటట్టు చేయడానికి ప్రభుత్వం గట్టి కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

ఉత్పత్తి దారుల హక్కులను పరిరక్షించవలసిందిగా కోరుతూ 80 మంది శాసనసభ్యులు సంతకాలుచేసిన మెమొరాండంను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినట్టు శ్రీ రాజు తెలియజేశారు.

చెరకు అడడం ప్రారంభించనందు వల్ల చెరకు ఎండి పోతున్నదన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రకటనతో మంత్రి ఏకీభవించారు. ఈ సమస్య త్వరగా పరిష్కరించవలసిన అవశ్యకతను ప్రభుత్వం గుర్తించినదని కూడా ఆయన అన్నారు.

ఉత్తరాదిలోని పెక్కు చక్కెర మిల్లుల యజమానులు రైతులకు సహేతుకమైన ధర చెల్లించడానికి అంగీకరించారని, మన రాష్ట్రంలో వారుకూడా అందుకు అంగీకరించగలరని తాను ఆశిస్తున్నానని మంత్రి చెప్పారు.

కేంద్ర ఆహార మంత్రితో రాష్ట్ర రెవిన్యూమంత్రి జరిపిన చర్చల వివరాలను తెలియజేయ వలసిందిగా అంతకు ముందు శ్రీ అక్కినేని భాస్కరరావు కోరారు.

ఢాకా కుట్ర కేసు

ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— ఢాకా కుట్ర కేసులో నలుగురు ప్రాసిక్యూషన్ సాక్షుల కథనం బట్టి చూస్తే పాకిస్తాన్ పోలీసులు తమ కేసును బలపరచుకొనడానికి ఏవిధంగా ప్రయత్నిస్తున్నదీ వెల్లడి అవుతున్నది.

పెక్కుమంది సాక్షుల క్రాస్ ఎగ్జామినేషన్‌లో పోలీసులు సాక్షుల సంతకాలు పేరరుంచడంలో చేసిన దోషాలు బయటపడినవి.

వాస్తవ జీవిత చిత్రణలో నాటకరంగం పాత్ర

ఆంధ్ర సంగీత నాటక అకాడమి దశమవార్షిక సభలో శ్రీ ఖండూభాయ్ దేశాయ్ వివరణ

వృద్ధకళాకారుల నిధిని ఏర్పాటు చేయాలని విద్యామంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 1—

సినిమాలు ప్రజలపై తప్పుడు ప్రభావాన్ని కలుగుజేస్తున్నాయని, ఆరోగ్యకరమైన మానవాభివృద్ధికి వాస్తవజీవితాన్ని ప్రతిబింబించడంలో నాటకాలు గొప్ప పాత్ర వహిస్తాయని రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడిక్కడ చెప్పారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమి దశమ వార్షికోత్సవాలకు నేటిసాయంత్రం ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఈ విషయాన్ని చెప్పారు. సినిమాలు మానవుల వాస్తవ జీవితాన్ని ప్రతిబింబింపవని, అన్నిరకాల తప్పుడు ధోరణులను పెంపొందించే కృత్రిమ విలువలను చిత్రిస్తాయని ఆయన చెప్పారు.

సజీవ నాటకాలను ప్రజలు ప్రోత్సహించాలని, జీవిత వాస్తవాలను సంపూర్ణంగా ప్రతిబింబించే కళారూపం అదేనని గవర్నరు అన్నారు. నాటకం, సంగీతం, ఇతర లలితకళలు మానవుని సమగ్ర వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడతాయని శ్రీ దేశాయ్ అన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, వృద్ధ కళాకారుల సహాయార్థం నిధిని సమకూర్చాలని సూచించారు.

ప్రజా ప్రోత్సాహం ద్వారానే దేశంలోని కళారూపాలు మనగలిగాయని, మహారాజుల పోషణమూలంగానే అవి మనలేదని మంత్రి చెప్పారు. పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడడాన్ని ఆయన నిరసించారు, వారసత్వం, సంప్రదాయాలకు అనుగుణంగా ప్రజల ఆశయాలను కళారూపాలు, కళాకారులు ప్రతిబింబించాలనికూడా శ్రీ నరసింహారావు చెప్పారు.

ఈ సందర్భంగా ప్రకటించిన సూచనీయ సేవ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఆవిష్కరించారు.

ప్రకాశం, తిరువతి వెంకట కవులు, ద్వారం వెంకటస్వామినాయుడు, చింతా వెంకట్రామయ్యల చిత్రపటాలను పరుసగా గవర్నరు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ రోడ రామస్వామి, శ్రీ రాపులింగరాజు ఆవిష్కరించారు.

అకాడమీ అధ్యక్షులు శ్రీ వసంత సూర్యచంద్రరావు అతిథులకు స్వాగతం చెబుతూ, అకాడమీకి మరింతగా గ్రాంట్లు యివ్వాలని కోరారు. నాటకం, ఇతర కళల అభివృద్ధికి ప్రతి జిల్లా కేంద్రంలోను అదునా తన నాటకశాలను నిర్మించాలని కోరారు.

కంట్రాక్టర్ ఇల్లు దోచేందుకు విఫలయత్నం

వైనాడ్ ప్రాంతంలో ఉగ్రవాదుల చర్య

కాలికట్, డిసెంబర్ 1— నక్సల్‌బరీ వాదులని అనుమానించబడేవారు కొందరు గత శనివారంనాడు రాత్రి వైనాడ్ ప్రాంతంలోని చెకాడివద్ద ఎస్టేట్ కంట్రాక్టర్ ఇంటిని దోచుకొనడానికి విఫలయత్నం చేసినట్టు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

గవర్నరు విచక్షణ అధికారాలు

క్రమబద్ధం చేయాలని ఢిల్లీ గోష్ఠిలో సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— గవర్నరు విచక్షణాధికారాలను క్రమబద్ధం చేయాలని ఇక్కడ జరిగిన గోష్ఠిలో పాల్గొన్నవారు ఏకగ్రీవంగా సిఫారసు చేశారు.

స్పీకర్, డిప్యూటీ స్పీకర్, గవర్నరు అధికారాలపై జరిగిన గోష్ఠి నేడిక్కడ ముగిసింది.

రాజ్యాంగం, పార్లమెంటరీ అధ్యయన సంస్థ అధ్యర్యాన ఈ గోష్ఠి ఏర్పాటు చేశారు. ప్రముఖ న్యాయవాది, మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ ఎల్ ఎం. సింఘ్వి ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

ప్రధాన మంత్రిని, ముఖ్యమంత్రిని, అందుకోసం పిలువబడిన ప్రథమ శాసన సభ సమావేశంలోనే ఓటింగ్ ద్వారా ఎన్నుకొనే పద్ధతిని అనుసరించాలని కూడా గోష్ఠిలో పాల్గొన్నవారు సూచించారు.

ప్రత్యేక రిట్టేరులలో మినహా, శాసన సభలో అవిశ్వాస తీర్మానం ద్వారానే మంత్రి వర్గాన్ని రద్దుచేయాలని కూడా వారు అభిప్రాయపడ్డారు.

యు. పి. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

రాష్ట్ర నాయకుల పోటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— పశ్చిమ మధ్యంతరం ఎన్నికలలో పోటీచేసే 398 అభ్యర్థుల జాబితాను నేడు యు. పి. కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ విడుదలచేసింది.

ఈ జాబితాను ప్రధానితో సంప్రతించి రూపొందించినట్టు యు. పి. కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ బహుగుణ వెల్లడించారు. రేపు కేంద్ర ఎలెక్షన్ కమిటి ఈ జాబితాను పరిశీలిస్తుంది.

రేపటికి మిగిలిన 27 సీట్ల విషయం కూడ నిర్ణయం జరగగలదు.

పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థులలో శ్రీ సి. బి. గుప్త, శ్రీ త్రిపాఠి ప్రభృతులు కూడ వున్నారు.

చేనేత కోపరేటివ్ సంఘాలకు రిబేట్

శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య వివరణ

హైదరాబాద్, డిసెంబరు 1— శాసన సవరణ 29 వ తేదీన ఢిల్లీలో వున్నప్పుడు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసన్‌ను కలుసుకొని, చేనేత సహకార సంఘాలలో చేనేత పారిశ్రామికులలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని గురించి, రిబేటుక్రింద యివ్వవలసిన కోటి రూపాయలు తిరిగి చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఉన్న విషయం గురించి చర్చించానని ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నేడిక్కడ విలేకరులకు తెలుపజేశారు, ఇందుకోసమై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పుడో పంపిణీ చేసినందున ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమీ దాగ్యత వహించవదని శ్రీ శ్రీనివాసన్ చెప్పినట్టు ఆయన తెలియజేశారు.

సంక్షోభంలో వున్న సహకార సూదిమిల్లులకు తోడ్పడేందుకుగాను చేనేత సహకార సంఘాలకు అప్పుగా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం గత ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వానికి యిచ్చిన 15 లక్షల రూపాయల కూడా ఇంకా రాష్ట్ర ప్రభుత్వవద్దనే వున్న విషయాన్ని కూడా ఆయనకు తెలియజేసినట్టు శ్రీ కోటయ్య చెప్పారు.

నిష్పాక్షిక ఎన్నికలు

సూతన పథకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయంగాను జరిగేందుకు హామీ యిచ్చే సూత్రం రూపొందించే విషయంపై ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతోను, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోను ప్రధాన ఎన్నికాధికారి శ్రీ సేన్‌వర్మ ఈ నెల రెండవ వారంలో కలకత్తాలో చర్చలు జరుపుతారు.

ఇందుకోసం ఆయన డిసెంబరు తొమ్మిది పది తేదీలలో పశ్చిమ బెంగాల్ వెడతారు.

రాష్ట్ర గవర్నర్‌తో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలోను జిల్లా స్థాయిలో అన్ని పార్టీల సంప్రతింపుల, కార్యావరణ కమిటీలను ఈ సూత్రం ప్రకారం ఏర్పాటు చేస్తారు. ఆ కమిటీ సమావేశంలో ఎన్నికల నిర్వహణ విషయంలో రాజకీయ పార్టీలు తమ ఇబ్బందులను చెప్పడానికి అవకాశం వుంటుంది.

ఈ సూత్రాన్ని బీహార్‌లోని రాజకీయ పార్టీలు అంగీకరించినట్టు ఎన్నికల కమిషన్ వర్గాలు తెలియజేశాయి.

అయూబ్‌ఖాన్ వారసుడు ఎవరు?

కరాచి, డిసెంబరు 1— ఇటీవల రాజకీయాలలో ప్రవేశించిన మాజీ వైమానిక దళాధికారి అక్తర్‌ఖాన్ అయూబ్‌ఖాన్ తరువాత ప్రెసిడెంట్ పదవికి తగిన వాడని ప్రముఖ ప్రభుత్వ అనుకూల పత్రికా సంపాదకుడు నేడు సూచించారు.

పేదరికం నిర్మూలనకు మహత్తర ఉద్యమం

గాంధి శతజయంతి సంవత్సరంలోనే చేపట్టాలని కేంద్రమంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు వివరణ

విజయవాడ వద్ద వైడక్టుకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, డిసెంబర్ 1—

దేశంలో అసంఖ్యాకంగా ప్రజలు ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడి వున్నారని, వారి సముద్ధరణకు గాంధి శతజయంతి సంవత్సరంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ప్రారంభించాలని కేంద్ర రహదారి, నౌకా శాఖ మంత్రి ప్రొఫెసర్ వి. కె ఆర్. వి రావు నేడు ఇక్కడ తెలియచేశారు.

దేశంలోని బీదరికాన్నిపోగొట్టుటకు, తదితర ప్రధాన సమస్యలను పరిష్కరించుటకు వ్యయాన్ని తగ్గించుకొని ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనడం ఒక్కటే మార్గమని అన్నారు. ప్రజలలో త్యాగనిరతి అవసరమని, అట్టిది నేడు దేశంలో కానరావడం లేదని ఆయన అన్నారు.

విదేశ ఆర్థిక సహాయం లభించిన మాత్రాన దేశసమస్యలు పరిష్కారం కావని అన్నారు. దేశంలోని పేదరికాన్ని నిర్మూలించాలంటే పొదుపు చేసిన అదనపు ఆదాయాన్ని పెట్టుబడుల రూపంలోకి మార్చాలని లేనియెడల దేశం పురోభివృద్ధిగాంచనేరదని ఆయన వెల్లడించారు.

55 కోట్ల దేశ జనాభాలో 20 కోట్ల జనాభా పేదరికాన్ని అనుభవిస్తున్నారని, వారిని సముద్ధరించుటకు ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిని సాధించాలని, లేని యెడల దేశంలో సాంఘికవిప్లవంరాగలదని ఆయన హెచ్చరించారు.

ప్రజలో సహనం నశిస్తోందని, వారి అభిప్రాయాలకు అనుకూలంగా పునరాలోచించవలసి వుంటుందని ఆయన అన్నారు.

దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలని, కాని అట్టి వనరులు లేవని అందుకు ప్రతిఒక్కరు కృషిచేయవలసిన అవసరం కలదని ఆయన తెలియజేశారు.

రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనల విషయం ఆయన ప్రస్తావిస్తూ రాష్ట్రాలలో వరదలవల్ల నష్టపడిన రహదారుల బాగుసేతకు కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల అరవై లక్షలు మంజూరు చేసిందని, అందులో ఆంధ్ర రాష్ట్రం తమ వాటాను పొందగలదని అన్నారు. రాష్ట్రాలు కేంద్ర సహాయం కోసం ఎదురుచూడరాదని స్థానిక వనరులను అభివృద్ధి పరచుకొని తమ సమస్యలను చక్కబెట్టుకొనేందుకు ప్రయత్నించాలని ఆయన సలహా ఇచ్చారు.

వైడక్టు ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి డాక్టర్ రావు తమను ఆహ్వానించినప్పుడే అయన నియోజక వర్గంలో మరికొన్ని నూతన కార్యక్రమాలకు ఆర్థిక సహాయం కోరుతారని తమకు తెలుసునని అన్నారు. డాక్టర్ రావు కార్యవాది అని అనుకున్నపనులు నెరవేరేందుకు తగు కృషి చేస్తారని కేంద్ర నౌకా శాఖ మంత్రి అన్నారు.

ప్రకాశం బరాజ్‌ను కలుపుతూ జాతీయ రహదారి ఆయిదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైడక్టుకు కేంద్ర రహదారి శాఖ మంత్రి ప్రొఫెసర్ వి.కె.ఆర్.వి. రావు నేటి రాత్రి ప్రారంభోత్సవం చేశారు.

సమావేశమునకు రాష్ట్ర రహదారి శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహిస్తూ రాష్ట్రంలోని జాతీయ రహదారులతో సహా అన్ని రోడ్లు దుస్థితిలో వున్నవని, నల్లగొండ పంచదార ప్రణాళికలో రాష్ట్ర రహదారులను అభివృద్ధిపరచుటకు ఆర్థిక సహాయం చేయాలని అన్నారు.

జాతీయ రహదారులకు చెందిన 1456 మైళ్ళలోను 450 మైళ్ళ రోడ్లు డబ్‌లింగ్ చేయవలసి వున్నదని ఆయన తెలియచేశారు.

కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని రహదారులు, ఓడరేవులు అధ్వాన్నస్థితిలో వున్నదని నల్లవంచదవస్త ప్రణాళికలో తగుసహాయం చేయగలరని ఆశిస్తున్నామని అన్నారు.

వైడక్టు కంట్రాక్టర్ శ్రీ ఎం. నాగభూషణం అనతికాలంలోనే నిర్మాణాన్ని పూర్తిచేశారని, నాగభూషణం కంపెనీ మధ్యప్రదేశ్‌లో మహానదిమీద, మైసూరులో తుంగభద్ర నదిపైన, కేరళలో కిండికరా వద్ద అదునాతనమైన వంతెనలు నిర్మిస్తున్నారని తెలియచేశారు.

శాసన సభ్యులు డాక్టర్ టి. పి. దుర్గప్రతిరావు, ప్రసంగిస్తూ డాక్టర్ కె. యల్. రావు కృషి ఫలితంగా వైడక్టు నిర్మాణం పూర్తి అయినదని, ఆయన విజయవాడను ఆర్కిటెక్ట్ అని అన్నారు. పట్టణంలో మూడవ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకొనాలని అన్నారు.

నల్లగొండలో గ్రంథాలయోత్సవం

ప్రాచీన వ్రాతప్రతుల లైబ్రరీ, మ్యూజియం స్థాపనకు విజ్ఞప్తి

నల్లగొండ, డిసెంబరు 2—నల్లగొండ లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యర్యాన జరిగిన గ్రంథాలయ వారోత్సవం నవంబర్ 14 నుంచి 20వ తేదీవరకు జరిగింది.

ఈ ఉత్సవాలను నల్లగొండ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పి. జగన్‌మోహన్ ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. రామకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ జి. అప్పయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శివశంకర నారాయణ తమ ప్రసంగంలో గ్రంథాలయ చరిత్రను సమీక్షించారు. జిల్లా కేంద్రంలో ప్రాచీన వ్రాతప్రతుల గ్రంథాలయాన్ని మ్యూజియంను నెలకొల్పాలని ఆయన సూచించారు.

శ్రీ పి. వెంకటరావు, శ్రీ టి. నరసింహగుప్త కూడా మాట్లాడారు.

రాబోయే నల్లగొండ జిల్లాలో గ్రంథాలయ ఉద్యమ పురోగతి గురించిన నివేదికను లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ సయ్యద్ అలీ హాషిమ్ సమర్పించారు.

17వ తారీఖున జరిగిన సభకు జిల్లా పంచాయతీ ఆఫీసర్

విజయవాడ డివిజన్‌లో సరకుల ఎగుమతికి ఆరు నెలలలో 406 వేల వ్యాగన్లు

—రాజమండ్రిలో అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, డిసెంబరు 3—

ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలలోను బ్రాడ్‌గేజ్‌లో మూడు లక్షల 81 వేలు, మీటర్‌గేజ్‌లో 25,647 వ్యాగన్లను వివిధ సరకుల ఎగుమతికి ఉపయోగించినట్టు విజయవాడ డివిజన్ రైల్వే కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎ వి శాస్త్రి మొన్న ఇక్కడ వివరించారు.

ఈ సంవత్సరం ఆనవటి ఒకటి నుంచి నవంబరు 20వ తేదీ వరకు 6.8 లక్షల టన్నుల ధాన్యం, నియ్యం ఈ డివిజన్‌లని వివిధ రైల్వేస్టేషన్ల నుంచి ఎగుమతి అయాయని, గత సంవత్సరం ఇదే కాలంలో 4.7 లక్షల టన్నులు ఎగుమతి అయ్యాయని ఆయన వెల్లడించారు.

ఎగుమతిఅయిన సరకులలో నియ్యం, ధాన్యం కాక ఎండుదారి, ఉల్లిం, నిమెంటు, పొగాకు, కొబ్బరికాయ, ఉప్పు, నున్నపు రాయి, నావరాయికూడా ఉన్నాయని ఆయన విలేకరులకుదెలిపారు.

ఈ డివిజన్‌లోని వివిధ రైల్వేస్టేషన్ల నుంచి ప్రతి నెల 31.23 లక్షల మంది ప్రజలు ప్రయాణిస్తున్నారని, ప్రయాణీకులు ఎగుమతులవల్ల నెలకు 154 లక్షల రూపాయలు వస్తున్నాయని శ్రీ శాస్త్రి తెలిపారు.

ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలలోను టిక్కెట్టులేని ప్రయాణీకులవల్ల మూడు లక్షల 77 వేల 691 రూపాయలను వసూలుచేశారని శ్రీ శాస్త్రి చెప్పారు.

విజయవాడ — మద్రాసు మధ్య నెలకొల్పిన మైక్రోవేవ్ లింక్‌లో కావలి, నరసింహకొండ, ఒంగోలు, దామర్లలో రిపీటర్ స్టేషను పూర్తయినవి. గుణదల కొండమీద 'పాసివ్ రిఫ్లెక్టర్'ను నెలకొల్పారని, ఈ పద్ధతి వలన మద్రాసుకు రెండు గంటలకు ఒకటి చొప్పునా ట్రంక్‌ఫోన్‌లు, మద్రాసుకు రెండు. గుంతకల్లుకు ఒకటి టెలిప్రింటర్ సర్క్యూట్‌లు ఏర్పడినాయని ఆయన వివరించారు.

ఈ పద్ధతి వల్ల విజయవాడ 'రేడియో పాకింగ్ సర్క్యూట్' ఏర్పాటుకు కూడా సాధ్యమయినదని. ఈ పథకానికి రు. 150 లక్షలు ఖర్చు అయినదని శ్రీ శాస్త్రి వివరించారు.

కరీంనగర్‌లో జిల్లా. పాలకుర్తిలో కేశవరాం సిమెంటు ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

తెనాలిలో పెరుగుతున్న అరాచక చర్యలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, డిసెంబరు 2— పట్టణంలో రోజురోజుకు అరాచక చర్యలు పెరుగుతున్నందున ప్రభుత్వం తగు చర్య వెంటనే తీసుకోవలసినదిగా కోరుతూ తెనాలి స్వతంత్ర పార్టీ శ్రీ మాదినేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై తీర్మానించినది.

అరాచక చర్యలనుంచి ప్రజలను కాపాడడానికి కావ సత్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు అధ్యక్షులు. కావన మండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య కార్యదర్శి, శ్రీ మాదినేని వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శులుగా "విజిలెన్స్‌కమిటీ"ని ఎన్నుకొన్నారు.

వీరు ప్రజల నుంచి వచ్చే అన్ని రకాల విచారణలు విచారించి తగు చర్యను తీసుకోవడానికి ప్రభుత్వాధికారులతో సంప్రతించి కృషి చేయవలసిన సమావేశంలో మరొక తీర్మానం చేశారు.

శ్రీకాకుళం జిల్లా ప్రజలకు సహాయం

తెనాలి, డిసెంబరు 2 — శ్రీకాకుళం జిల్లాలో తుఫానుకు గురయి అన్నులను, ప్రాణాలను పోగొట్టుకొన్న ప్రజలకు సానుభూతి తెలుపుతూ, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు తక్షణం సహాయం అందించవలసిందిగా కోరుతూ, మొన్న ఇక్కడ తెనాలి తాలూకా స్వతంత్రపార్టీ కార్యకర్తలు శాసనసభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

మరొక తీర్మానంలో వ్యవసాయకూలీలకు కనీస వేతనం చెల్లించవలసినదిగా రైతులకు వీరు విజ్ఞప్తి చేశారు.

తెనాలిలో రెడ్‌క్రాస్ భవన మందిరానికి ప్రారంభోత్సవం

తెనాలి, డిసెంబరు 2—స్థానిక రెడ్‌క్రాస్ భవనంమీద సుమారు 25వేల రూపాయల ఖర్చుతో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాలుకు ఇటీవల జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. సభకు జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యన్ అధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షులు, ఆర్. డి. ఒ. శ్రీ బి. నరసింహారావు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఆర్. రామిరెడ్డి వివేదికను సమర్పించారు.

కూచిపూడికి చెందిన శ్రీ వై. నాయుడమ్మచౌదరి చిత్రపటాన్ని సభాధ్యక్షులు ఆవిష్కరించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, గాంధీ మహాత్ముని ఆశయసిద్ధికోసం, ఆర్. డి. ఓ. లు, తదితరులు ఉత్సాహంచూపి. అవసరంలో వున్న ప్రజలకు సహాయపడవలసిన విజ్ఞప్తి చేశారు. సంఘ కోశాధికారి. కావనసభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు, డాక్టరు కె. వీరయ్య కూడా ప్రసంగించారు.

కావనసభ్యులు శ్రీ అప్పుకొండ మిరెడ్డి, వి. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపల్ శ్రీ ఎ. లక్ష్మీనాథరావు కూడా ప్రసంగించిన తర్వాత ఇక్కడ చినరావూరులోని బెంచ్ స్కూలులోని విద్యార్థులకు దుస్తులను రెడ్‌క్రాస్ తరపున మహిళామండలివారు నిర్వహించిన శిక్షణ ప్రదర్శనంలో గెలుపొందినవారికి బహుమతులను ప్రిన్సిపల్ సబ్‌జడ్జి శ్రీ మహమ్మద్ జాఫర్ పంచారు.

డాక్టరు చలసాని రూస్వేల్ట్ వందన సమర్పణం చేశారు.

సిమ్మట హైదరాబాద్ భారతీయ నృత్య కళామండలివారి నాట్యప్రదర్శనంజరిగినది

నూతన కార్యవర్గం ఎన్నిక

తెనాలి, డిసెంబరు 2— స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది. ఈ కిందివారిని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

డాక్టర్లు కొడాలి వీరయ్య, చలసాని రూస్వేల్ట్, ఇలిజేబెల్లి పుల్లయ్య, ఉపాధ్యక్షులు. శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డి, కార్యదర్శి. శ్రీ యడవల్లి భాగీరథరావు సహాయ కార్యదర్శి. శ్రీ యడ్లపాటి వెంకటరావు కోశాధికారి, మరి 20 మంది సభ్యులు.

ఆర్. డి. ఓ. శ్రీ నరసింహారావు ఎక్స్ అఫీషియోగా ప్రెసిడెంట్‌గా ఉంటారు.

హిందూపురం:

అనంతాశ్రమ స్థాపకులు మాతాజీ కృష్ణాబాయి 63వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ధ్యానమందిరం వారి ఆధ్వర్యాన 64 రోజులపాటు 64 ఇండ్లలో భజనలు జరిపారు 65 వ రోజున శీర్ష ప్రసాదవితరణగాను జరిగాయి.

భారత-సోవియెట్ సాంస్కృతిక సంఘం

రాజకీయాలకు అతీతంగా వుండాలని శ్రీ కొండా లక్ష్మణ్ అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి డిసెంబర్ 2 — భారత-సోవియెట్ సాంస్కృతిక సంఘం రాజకీయాలకు, ఆర్థిక సంబంధమైన వ్యవహారాలకు అతీతంగా సాంస్కృతిక కలాపాలకే పరిమితం కావాలని రాష్ట్ర శాసనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న రాత్రి ఇక్కడ సలహా ఇచ్చారు.

ఇక్కడ జరుగుతున్న ఆరవ భారత-సోవియెట్ సాంస్కృతిక రాష్ట్రమహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ అలా అన్నారు.

రష్యావలెనే అమెరికా కూడా మన మిత్రదేశమని గుర్తెరుగకుండా వియత్నాంపై సామ్రాజ్యవాద యుద్ధం అనడంపై ఆయన చాలా వ్యాకులపడ్డారు.

శ్రీ పోతులు వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

రష్యా దేశానికి 20 శతాబ్దాలకు పూర్వమే బౌద్ధమతం వ్యాపించిందని, అప్పటి నుంచి ఉభయదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు కొనసాగుతూనేవున్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

ఇటీవలనే కొందరు ఆంధ్రులు రష్యాలో స్థిరపడి పౌరసత్వం కూడా పొందారంటూ. అన్ని రంగాలలోను వారు రష్యాకు సహాయపడుతున్నారని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు అయుధాలను సప్లయి చేస్తున్నది కనుక ఇప్పుడు దేశంలో రక్షణ విధానం పట్ల కొంత అవిశ్వాసం ఏర్పాడిందని. అయినా ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలకు ఏవీ అడ్డురావని జనసంబంధ మంత్రి అన్నారు.

ప్రసంగానికి అందీయగలది ప్రత్యేకమైనది ఒకటి ఇండియావద్ద ఉన్నదని. అది ఆత్మవిశ్వాసం అని, అది లేకపోతే భౌతికపరమైన అమేయమైన అభివృద్ధిని పెక్కుదేశాలుసాధించినా ప్రపంచంలో శాంతి నెలకొల్పడం అసాధ్యమని ఆయన చెప్పారు.

తొలుత, ఢిల్లీలోని సోవియెట్ రష్యా సంస్కృతికశాఖ అధిపతి డాక్టరీ దావిలోవ్ మాట్లాడుతూ. రష్యా అక్టోబరు విప్లవాన్ని ఇండియాలో జరుపుకున్నట్టే. అక్కడ భారత స్వాతంత్ర్యోత్సవం ప్రతిఏట జరుగుతుందని పేర్కొన్నాడు.

సోవియెట్ రష్యా అభివృద్ధి అంతా సామ్యవాదవిహిత సమాజ ఫలితమని ఆయన అన్నారు.

వియత్నాంపై దోవపూరితమైన యుద్ధం కొనసాగిందాన్ని ఆయన దుయ్యబట్టాడు

భారతదేశంతో మైత్రీ సహకార సంబంధాలను రష్యన్ ప్రజలు ఎప్పుడూ వాంఛిస్తూనే వుంటారని, ఉభయ దేశాలు ప్రపంచశాంతిని కొనుకుంటాయి కనుక, వీటి అదర్శాలు ఒకటే అని శ్రీ దావిలోవ్ పేర్కొన్నారు.

శాసనసభ్యులు శ్రీ సి. ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ, అమెరికన్ సామ్రాజ్యవాదం వియత్నాంలో యుద్ధంకొనసాగించడమేకాకుండా బలపాలాన నుంచి విముక్తి నొందిన దేశాలకు కూడా కష్టాలను కలిగిస్తున్నదని విమర్శించారు.

ఇండియా రూపాయి మారక విలువ తగ్గింపును కూడా లెక్కించకుండా, రూపాయిలోనే తిరిగి చెల్లించే ఏర్పాటుమీద రష్యా ఇండియాకు చేస్తున్న సహాయాన్ని శ్రీ రెడ్డి కొనియాడారు.

మాస్కో రేడియోలో "అనౌన్సర్"గా వున్న శ్రీమతి స్మిర్నోవా తెలుగులో మాట్లాడుతూ రష్యన్లు ఇండియాలో స్నేహపూర్వక సంబంధాలను అనవరతం వాంఛిస్తూ వుంటారని అన్నారు

రామాయణ, మహాభారత కావ్యాలను తమ భాషలలోకి అనువదించి, వాటిని ప్రచరిస్తూ వుంటారని శ్రీమతి స్మిర్నోవా చెప్పారు.

ముఖ్యంగా మహాకవి కాళిదాసు వ్రాసిన శాకుంతల ప్రచరిస్తూవుంటారని ఆమె అన్నారు.

శ్రీ బ్రహ్మానందం వందన సమర్పణ చేశారు.

విజయవాడలో సారస్వత పరిషత్తు తెలుగువిశారదపరీక్షలు

విజయవాడ, డిసెంబరు 2— ఆంధ్ర సారస్వత పరిషత్తు (హైదరాబాదు) వారి తెలుగు విశారద పరీక్షలు ఈ నెల 14, 15 తేదీలలో శ్రీ కాశీనవర్తి జానకినారాయణ కళాశాలలో జరగగలవని పరిషత్తు స్థానిక వ్యవస్థాపకులు శ్రీ వి. శ్యామసుందర్ దేవ్ తెలియజేస్తున్నారు. పరీక్షార్థులు "వి. శ్యామసుందర్ దేవ్, హిందీ విశేషజ్ఞ, పున్నమిహోటల్ విజయవాడ-2 నుంచి హాల్ టిక్కెట్లు పొందవచ్చు.

నరసాపురం మురుగు నీరు వశిష్టకు మళ్లింపు

పురపాలక సంఘం తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసాపురం, డిసెంబరు 2—

పట్టణంలోని మురుగు నీటిని దూరప్రదేశానికి కాని, వశిష్టనదిలోకి కాని ప్రవహించేట్టు వీధులలో, సందు గొందులలో బోదెలను త్రవ్వించడానికి స్థానిక మునిసిపల్ కౌన్సిల్‌వారు మొన్న ఛైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు

విజయవాడలో కాని విడదవోలులో కాని హైదరాబాద్‌కు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ ట్రెయినుకు కనెక్టు చేసేట్టు నరసాపురం నుంచి బయలుదేరే ట్రెయినుకు స్పెషల్ బోగీని వేయవలసినదిగా రైల్వే అధికారులను వీరు కోరారు.

సరయిన ఆర్థిక స్తోమతను సమకూర్చుకోవడానికై మునిసిపల్ పరిధిలోని గల "మాధవాయపాలెం ఫెర్రీని" నిర్వహించే హక్కును పురపాలక సంఘానికి వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి శాశ్వతంగా దక్కుటవరకవలెనని ప్రభుత్వం వారిని కోరుతూ కూడా తీర్మానించారు.

బడ్జెట్టులు

పురపాలకసంఘం 1968-69వైఫల్బుబడ్జెట్టు 1969.70 బడ్జెట్టు అంచనాలను సమావేశంలో ఆమోదించారు.

మునిసిపల్ కార్యదర్శి శ్రీ పి.బాలకృష్ణారావు కౌన్సిల్‌కు బడ్జెట్టును సమర్పించారు.

1968 69 రివైజ్డు బడ్జెట్టు ప్రారంభపు విల్వ రు.1,10,98లు ఆదాయంరు10,90,860లు ఖర్చులు రు 12,01,847, ముగింపు విల్వ రు.140,625లుపై ఖర్చులలో రోడ్లకు నిర్వహణకు రు 12 వేలు కాపిటలు రోడ్లు రు.53 వేలు, ట్రాక్టరు కొనుగోలుకు రు 20 వేలు, మార్కెట్లు స్టాల్సు నిర్మాణానికి రు 35 వేలు. రకుల వేతనాల నవీకరణ గృహ నిర్మాణానికి రు 17,300లు. మునిసిపల్ వర్కర్ల గృహ నిర్మాణ స్థల సేకరణకు రు 31 వేలను కేటాయించారు.

1969-70 బడ్జెట్టు ప్రారంభ విల్వ 1,40,625లు, ఆదాయం రు 12,48,836లు, ఖర్చులు రు 12,37,970 లు, ముగింపు విల్వ రూ 1,51,491 లు.

రోడ్ల నిర్వహణకు పదివేలు, కాపిటల్ పనులకు ఆఫీసుభవన నిర్మాణానికి 95 వేలు రోడ్ల నిర్మాణానికి 21 వేలు, పైపులైన్ కాస్టింగ్ నిస్తానికి పదివేలు, యునాని వైద్యశాల నిర్మాణానికి అయిదువేలు, మార్కెట్టు స్టాల్సు నిర్మాణానికి రు 59 వేలు, స్థలసేకరణ. భవనముల నిర్మాణానికి రు75 వేలను దానిలో కేటాయించారు.

ముల్కీ-నాన్‌ముల్కీ సమస్య

విజయవాడ, డిసెంబరు 2 — ఆంధ్రప్రాంతంలో ముల్కీలను తగిన విధంగా నియమించడం ద్వారా ఖాళీలను భర్తీచేయాలని, ఆ ప్రతిపాదన అధికారులకు అంగీకార యోగ్యంగా కనిపించలేదని 2400 పైగా నాన్ ముల్కీలను తెలంగాణాలో నియమించారని ఇది తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీకి విరుద్ధంగా వున్నదని, ఈ విషయాన్ని కామ ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో తర్కించామని రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గొట్టిపర్తి ఇక్కడ తెలియచేశారు.

స్వతంత్ర పార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశానికి రాష్ట్రఅధ్యక్షులు శ్రీ లద్దన్న అధ్యక్షత వహించారు.

శ్రీ కాకుళం జిల్లా తుపాను నష్టాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం తనవిచేకిను కేంద్రానికి నెలరోజులయినా సంపలేదని అన్నారు. ఈ సందర్భంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ పార్లమెంటు సభ్యుడు ఆధారంగానుకు ఒక లేక ప్రశ్నారని ఆయన తెలియచేశారు.

నల్లగొండ, శ్రీకాకుళం జిల్లా తుపాను బాధితులకు సహాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేసిందని ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించడానికి తాము ఢిల్లీ వెడుతున్నామని తెలియజేశారు.

పూజ్య రాజాజీ 19 వ జన్మదినోత్సవం డిసెంబరు 8 వ తేదీన వైభవంగా జరపాలని తీర్మానించారు.

ఆహార పదార్థాం ధరలు నిర్ణయించే సమయంలో వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడం భూమి శిస్తు పెరగడం దృష్టిలో వుంచుకోవాలని కార్యవర్గం కోరింది.

చెరకు టన్ను ధర వంద రూపాయలకు మిల్లర్ల చేత కొనిపించేటట్టు చేయలేకపోయినందుకు ప్రభుత్వాన్ని విమర్శించింది.

విజయనగరం కేంద్రంగా కొత్తజిల్లాలు, విశాఖపట్టం జిల్లాను విభజించి ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ప్రజారోగ్య శాఖ సిబ్బంది సంఘం

కృష్ణాజిల్లా కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, డిసెంబరు 2 — ఆల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణాజిల్లా బ్రాంచి సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ బందరు హెల్త్ సూపర్‌వైజరు శ్రీ జి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. సెక్రటరీ శ్రీ పి. వీరన్న వార్షిక నివేదికను సమర్పించారు. కొత్త సంవత్సరానికి కార్యనిర్వాహకవర్గంగా ఈ కిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ సిహెచ్. బి. జి. తిలక్, ఉపాధ్యక్షులు: శ్రీమతి పి. వనజాక్షి, కార్యదర్శి శ్రీ వి. ఎస్. నారాయణరావు. సంయుక్త కార్యదర్శి: శ్రీ పి. రామకృష్ణ, కోశాధికారి: శ్రీ కె. సత్యనారాయణ.

జిల్లాలోని వివిధ సంస్థల నుంచి 12 మందిని కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు.

కాకినాడ: స్కూళ్ళగ్రేడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ విడవర్తి సీతారామశాస్త్రి ఆకస్మిక మరణానికి స్థానిక మెక్లారిన్ హైస్కూలు ఉపాధ్యాయులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ తీర్మానించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. ఇశ్రాయేలు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి. ఎస్ శర్మ, వి. రామారావు. ఉపాధ్యాయులు సోమయాజులు. ఓలేటి వెంకటసుబ్బరాయశాస్త్రి, జ్ఞానానంద కవి ప్రభృతులు శ్రీ శాస్త్రి గుణగణాలను ప్రశంసించారు.

పట్టణ కాంగ్రెస్ నాయకుల చర్చలు

టౌన్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల గురించి

విశాఖపట్టణం, డిసెంబరు 2 — పట్టణ కాంగ్రెస్‌లోని వివిధ ముఠాలకు చెందిన అగ్రనాయకులు మొన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని పార్టీ కార్యక్రమాల గురించి కాంగ్రెస్ కమిటీల ఎన్నికల గురించి చర్చించారు. అనంతరం రెండు ముఠాల ప్రతినిధులు వ్యక్తిగతవారితో మాట్లాడుతూ ఎవరికివారు ముఖ్యమంత్రి తమకు అనుకూలంగా మాట్లాడినట్టు చెప్పారు.

ఈ విషయంపై వివరణకోసం పత్రికా ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలుసుకొనగా, వివిధ ముఠాలమధ్య అంగీకారం కుదరనప్పుడు టౌన్ కాంగ్రెసు కమిటీకి ఎన్నికలు జరపకతప్పదని తాము చెప్పినట్టు పేర్కొన్నారు.

ఆ తరువాత శ్రీ టి ఎస్. ఎస్. రాజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, టౌన్ కాంగ్రెసు కమిటీకి ఎన్నికలు జరగవలసిన పక్షంలో జిల్లా కాంగ్రెస్ కమిటీకి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ఎన్నికలు జరపవలసి వుంటుందని తాను ముఖ్యమంత్రికి చెప్పినట్టు, దానికి ఆయన అంగీకరించినట్టు తెలియజేశారు.

పామర్రుకు ప్రపంచ బ్యాంకి ప్రతినిధి రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, డిసెంబరు 2—కృష్ణాజిల్లాలో పర్యటన జరుపుతున్న సందర్భంగా ప్రపంచ బ్యాంకి ప్రతినిధి శ్రీ జంగ్‌మెన్ ఇటీవల ఇక్కడకు వచ్చారు.

ఇక్కడి కృష్ణాజిల్లా కాటన్ సొసైటీ వారి జిన్నింగు, ప్రెసింగ్, ఆయిల్ ఎక్స్‌పెల్లింగ్ యంత్రాలను ఆయన పరిశీలించారు. సొసైటీ అధ్యక్షులు శ్రీ చలసాని బాగభూషణం యంత్రాల పని విధానాన్ని వివరించారు.

సొసైటీ వైస్-ప్రెసిడెంటు శ్రీ తమ్మకోటిరెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఆకాశవాణి

బుధవారం డిసెంబర్ 4

విజయవాడ

357. మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తికీరంజని, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొంబసలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్‌వరె, 7 45 హిందీపాఠం 8.00 అంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం. 1.30 అంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు,6.15వాద్యబృందం.6.45 తెలుగుబాట, 7.00 తెలుగులోవార్తలు. 7.15 పంటసీమలు, 7.45 సుబద్ధ సంగీతం 8.00 సామాన్యదిసంసారంనాటిక,8.30చిత్రతరంగణి,ఎల్‌ఎల్‌సంగీతం,9.00అంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే. 9.45 లలితసంగీతం. 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40అంగ్లంలోవార్తలు, 6.45 భక్తికీరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 అంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 అంగ్లంలోవార్తలు, 1 40 చిత్రసీమ 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు విరామసంగీతం. 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 రైతుమల్లయ్య. 7.30 చిత్రసీమ. 8.00 సామాన్యుడి – సంసారం నాటిక. 9.00 అంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 అంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణం, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రపటీసే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంధసంగీత్, సా॥ 8.30 సుగం సంగీత్, 8.45 జానపద గేయాలు 9.00 చిత్రపటీసే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం,మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 అంగ్లంలోవార్తలు, 7.10 గాంధి చింతనై, 7.30 పామాలై, 8.15 వైద్యలింగం, 8.45 చిత్రగానం, 10.30 మధుర గీతం, 10.55 అంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్య గోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 సంగీత పాఠం, 6.00 విరామ సంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 నాటిక, 8.45 రేడియోమ్యూసికర్, 9.00అంగ్లంలోవార్తలు, 10.00 చిత్రగానం, 11.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మి (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం,మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వరె. 8.00 అంగ్లంలోవార్తలు, మ॥ 1.30 అంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 6.00 అంగ్లంలోవార్తలు, 6.05 మద్రాసు ఎ వరె. 6.30 న్యాయం-దట్టం నాటిక,7.00 తెలుగులోవార్తలు,7.15సంగీతమంజరి, 7.30 చిత్రగానం, 8.30 మద్రాస్ ఎవరె, 8 45 విరామ సంగీతం, 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.35 వాతావరణహెచ్చరిక, జన గణ మన, ప్రసార సమాప్తి.

వయఃపరిమితి నిర్ణయం విషయంలో ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

ఉపాధ్యాయుని పదవీ విరమణ వయస్సును 1964 లో 58 వరకు, 1966 లో 60 సంవత్సరాల వరకు పెంచారు, దానిని తిరిగి 1967 లో 55 కు తిరగదోడడంలోని ఔచిత్యాన్ని పరిశీలించవలసి వున్నది.

కళాశాలలో ఆదార్శ పదవి 65 సంవత్సరాలు. వివిధ వ్యవస్థల సమ్మతిపై కొంతమందికి 60 సంవత్సరాలవరకు అనుమతిస్తూ 30-11-67తరువాత 55నిండిన వారిని పదవీ విరమణ చేయమనడం అన్యాయం.

22/9 ఉత్తర్వును 2-11-67 నాటికి ఉద్యోగంలో వున్నవారిపై రుదడం దారుణం, 3-11-67నుంచి దానిని అమలు పరచడం అన్యాయం. అందువలన 2.11.67 వరకు ఉద్యోగంలో వున్నవారందరు 60 సంవత్సరాల వరకు పనిచేయడం సహజమైనహక్కు. దానిని ప్రభుత్వం తొలగించ వూనడం అట్టి ఉపాధ్యాయ కుటుంబాలకు గొడ్డలిపెట్టు.

ప్రభుత్వంవారు పునరాలోచించి "డి" తరగతిలో పేర్కొన్నవారిని, వేరుచేయక తగున్యాయం చేకూర్చవలసినదిగా కోరుతున్నాను.

ప్రభుత్వం సరయిన ఆదేశాలు ఇచ్చే స్థితిలో కనబడడంలేదు కనుక 3-11-67 తరువాత 55 నిండిన ఉపాధ్యాయులు, 58 నిండిన ఉపాధ్యాయులు సుప్రీం కోర్టుకు వెళ్లి న్యాయం పొందచూడడం కర్తవ్యంగా భావించి ఈకింది చిరునామాకు తమ అంగీకారాన్ని తెలియచేయవలసిన విజ్ఞప్తి చేస్తున్నాను.

డిసెంబరు పదవ తేదీ లోపునే ఢిల్లీకి బయలుదేరవలసి వున్నది.

ఆరిగపూడి పూర్ణచంద్రరావు,
పటమట, విజయవాడ-6

తెనాలి-చెరుకుపల్లి రోడ్డు దుస్థితి

తెనాలి-చెరుకుపల్లి రోడ్డు తెనాలి రేపల్లె తాలూకాలకు ప్రధాన రహదారి. పిత్తా వందలాది లారీలు, చిన్నకార్లు, రెండెడ్ల బండ్లు తిరుగుతుంటాయి.

ఒక మార్గం పూడివూడి, పెదవూడి వంతెన మీదుగా, రెండవ మార్గం పూడివూడి, పెదవూడి గ్రామాల మీదుగా వున్నాయి. రెండు మార్గాలు గుంటలమయమై రాకపోకలకు అనుకూలంగా లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు సరియైన మరమ్మతులు లేవు. ఎక్కడా రోడ్డు నిర్మాణం జరిగి అయిదారు సంవత్సరాల పైబడినది. వేడుకు అది రోడ్డే కాని ఎక్కడాతారుకనపడదు. అంతా గుంటలు, గుంటలమయం. వర్షం కురిస్తే రోడ్డుఅంతా బురద నీటిమయమే. మెయిల్ పెన్నెస్సు లేదు. డిపార్టుమెంటు ఏం చేస్తున్నదో తెలియదు. అప్పుడప్పుడు ఎవ్వరో ఒకరిద్దరు ఏదో చేస్తున్నట్టు కనపడతారు. కాని, పని మాత్రం జరిగదు.

వక్కారోడ్ల నిర్మాణం జరగకపోయినా వున్న రోడ్లను సరిగామరమ్మతులు చేయడం లేదు. ప్రజలపనే అవస్థలను గమనించే వారు లేరు.

ప్రభుత్వంవారు వెంటనే రోడ్ల దుస్థితిని పరిశీలనకావించి, జరుగుతున్న లోటుపాట్లకు కారకులెవరో వివరించి ఇకమీదట రోడ్లను సరియైన పద్ధతిలో వుంచేటట్టు చేయవలసిని కోరుతున్నాను.

బస్సులు

ఈ రూటులో చెరుకుపల్లి - భీమవరం పట్టిపోలు కు ఆర్. టి. సి. బస్సులు నడుస్తున్నాయి. బస్సులలో బెత్తెడెత్తున దుమ్ము, బూజుపేరి వుండడం గమనించి దగినవసియాలు. ప్రక్కనకర్టెన్లు వుండవు. ఉంటే అవి చిరిక్కి శీర్ణించినవే. వాటర్ ప్రూఫ్‌క్లాత్ కర్టెన్సు అని పేరుకేకాని అవి చిన్న వానజల్లును కూడా ఆపలేవు. ఫుట్ బోర్డులు విరిగిపోయాయి. త

క్షేత్రాభిరామం

లండన్—సిడ్నీ కార్ల పోటీ

లండన్-బొంబాయి మధ్య పందెంలో విజేతలు

క్లార్క్, యాండర్‌సన్ అని వెల్లడి

బొంబాయి, డిసెంబర్ 2—

లండన్, సిడ్నీల మధ్య జరుగుతున్న కార్ల పోటీలలో లండన్, బొంబాయిల మధ్య ప్రయాణం ముగియగానే ఫోర్డ్ లోటస్ కార్టినా డ్రైవర్లు రాజర్ క్లార్క్, ఆండర్‌సన్‌లు విజేతలని సన్నిహిత వర్గాలద్వారా ప్రకటితమైంది

బొంబాయి, లండన్‌ల మధ్య సాగించిన ప్రయాణపు పోటీలో; మొదటి 54 పైనింగ్స్ గల శాస్త్రీయ జాతిలో రాజర్ క్లార్క్ 11 నిమిషాలు ఆలస్యంతో 11 పెనాల్టీ పాయింట్స్ సాధించినట్టు పోటీ నిర్వాహకులు ప్రకటించారు.

గ్వాలియర్‌వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన రాయ్‌మాసన్, జె పేల పరిస్థితి నయ గానే వున్నదని నేటి ఉదయం హోర్లీ ఫామిలి హాస్పిటల్ వర్గాలు వెల్లడించాయి

మరిద్దరిని విన్న రాత్రి ఇక్కడకు తీసుకొని వచ్చారు.

మాసన్ వెన్నుపూసకు పే 'ముక్కు'కు దెబ్బలు తగిలాయి.

విజేతలకు యోగ్యతా పత్రాలను బహూకరించారు.

ఢిల్లీలో జనవరిలో జాతీయ పాఠశాలల క్రీడోత్సవాలు

తెల్లి చెరి, డిసెంబరు 2 — పద్నాల్గవ జాతీయ పాఠశాలల క్రీడోత్సవాలు 1969 జనవరి 3 నుంచి 7 వరకు ఢిల్లీలో జరుగుతాయని పాఠశాలల ఆటల పోటీల సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ అబ్దుల్లా విన్న ఇక్కడ అన్నారు.

రష్యన్ సోకర్ జట్టు

ఇండియన్ ఎలెవెన్‌పై గెలుపు

మద్రాసు, డిసెంబర్ 2—నిన్న ఇక్కడ ఇండియన్ ఎలెవెన్ జట్టుకు దేశంలో పర్యటిస్తున్న రష్యన్ సోకర్ జట్టుకు జరిగిన పోటీలో రష్యన్ జట్టు రెండు గోల్సు చేసి గెల్చింది.

నందిగామలో క్రీడోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, డిసెంబరు 2—స్థానిక గ్రామీణ క్రీడాసంఘం ఆధ్వర్యాన ఇక్కడ మూడురోజులపాటు సమితి గ్రామీణ బాల, బాలికలకు, యువకులకు ఆటల పోటీలు జరిగాయి. తహశీల్‌దారు శ్రీ ఆర్. సత్యనారాయణ జాతీయ పతాకావిష్కరణ కావించారు. స్థానిక పరిషత్తు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. సుబ్బారావు ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు,

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు శ్రీ కె. ఆంజనేయులు ఆటల పోటీలను ప్రారంభించారు.

పోటీలు సమితి ప్రాంతంలోని క్రీడా కారులు బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, కో-కో, ఫుట్‌బాల్ ఆటలలో పాల్గొన్నారు.

పోటీలను సర్వశ్రీ పి. వి. నరసింహం, సి హెచ్. లక్ష్మీనారాయణ, ఎస్. ఎం. యాకూబ్ అలీ, కె. రమణరావు, బి. రామలోకయ్య, పి. రామచంద్రరావు ఉపన్యసించారు.

సభకు బి డి ఓ శ్రీ ఎ.వి.ఎస్.ఎస్.ఎస్ ఎన్. మూర్తి అధ్యక్షత వహించారు. గ్రామీణ క్రీడా సంఘం కార్యదర్శి, సమితి జన సంబంధశాఖ సహాయకారి శ్రీ పేట వెంకటరామయ్య వివేదికను చదివారు. ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ అసిస్టెంటు సర్జన్ డాక్టరు కుమారి ఎ. ప్రమీలాదేవి పోటీలలో బహుమతులు పంచారు.

విజయవాడలో క్రికెట్ మ్యాచ్

విజయవాడ, డిసెంబరు 2— గత ఆదివారం ఇక్కడి లయోలా కాలేజీలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో విజయవాడ కోల్ట్సు వర్సస్ IXను 18 పరుగుల తేడాతో ఓడించినది. బోస్‌బాబు (52) శంకర్ (31) కోల్ట్సు జట్టులో బాగాబ్యాట్ చేశారు ఎక్సమ చేతి స్పిన్నర్ విష్ణు బ్యాటింగ్ (36) లోను బౌలింగ్‌లోను (4కి31) రాణించారు. అవతల జట్టులో ఖాన్ (39) భరద్వాజ్ (46) బాగా బ్యాట్ చేశారు.

కోల్ట్సు జట్టులోని వారందరు 25 సంవత్సరాలు ఆటగాళ్ళు ఇది విశేషం,

స్కోరు—విజయవాడ కోల్ట్సు XI 183 (బోస్‌బాబు 52. సి హెచ్ శంకర్ 31; డి. విష్ణు 36; వర్సస్ XI 165. ఖాన్ 39; భరద్వాజ్ 46 డి విష్ణు 4 కి 31).

కాకినాడ చెడుగుడు పోటీలు పారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 2—ఒకప్పుడు మంచి ప్రచారంలోవున్న చెడుగుడు ఆటను ఇప్పుడు తిరిగి పునరుద్ధరించాలని శ్రీ కొండా కృష్ణంరాజు మొన్న ఉదయం అన్నారు.

ఆయన ఇక్కడ కృష్ణంరాజు అఖిల భారత జూనియర్, సీనియర్ చెడుగుడు పోటీలను ప్రారంభించారు. వీటిని కృష్ణంరాజు నిర్వహిస్తున్నారు.

టోర్నమెంట్స్ కమిటీ ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథిని పూలమాలాలంకృతుని చేశారు.

ప్రముఖులైన క్రీడాకారులందరు ఈ క్రీడలో పాల్గొంటున్నట్టు శ్రీ కృష్ణంరాజు చెప్పారు.

ఈ పోటీలో వాకౌట్ బేసిస్ మీద 30 జట్లు, లీగ్ బేసిస్ మీద ఆరు సీనియర్ జట్లు పాల్గొంటున్నాయి,

శ్రీ విశ్వేశ్వరరావు రిఫరీగా వుంటున్నారు,

ఈ ఉదయం రెల్లి యువజన సంఘం జట్టు కాకినాడ యంగ్‌మన్స్ అసోసియేషన్ జట్టును ఓడించింది.

కాకినాడ పారిటెక్నిక్ జట్టు లక్ష్మీపురం జట్టును ఓడించింది. పటమటలంకకు చెందిన చెన్నుపాటి రామకోటయ్య స్మారక జట్టు కాకినాడ ఐ టి ఐ. జట్టును, కాకినాడ లక్కీ స్టార్స్ జట్టు కాకినాడ కె. జి. మెమోరియల్ జట్టును ఓడించింది.

ఉడిపి డివిజన్ భీమా సంస్థ ఉద్యోగులు సమ్మెకు నిర్ణయం

హుబ్లి, డిసెంబరు 2— "ఆల్ఇండియా ఫెడరేషన్"కు వ్యతిరేకంగా తమ నిరసనను తెలియపరుస్తూ భీమా సంస్థ మూడు నాల్గవ తరగతి ఉద్యోగులు తమ నిరవధిక సమ్మెను ఆదివారం తేదీ నుంచి ప్రారంభిస్తారని ఉడిపి డివిజన్ ఎల్. ఐ. సి. ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ శర్మ విన్న ఇక్కడ చెప్పారు

హెడ్ మాస్టర్ల అకౌంటు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, డిసెంబరు 2—ఈ దిగువ రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థులు 1968 ఆగస్టు నెలలో కమిషనర్ వర్ గవర్నమెంటు ఎగ్జామినేషన్స్, ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన హైయర్ గ్రేడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయుల అకౌంటు పరీక్షలలో కృతార్థులైనట్లు కమిషనర్ వారి సంయుక్త కార్యదర్శి తెలియజేశారు.

ఒకసారే హాజరైనవారు

3 6 7 8 14 18 21 26 27 29 42 44 50 95 101 26 63 88 93 224 30 44 49 65 86 304 24 28 54 55 61 80 90 93 414 16 45 50 60 68 71 72 512 59 72 97.

కంపార్ట్ మెంటల్

12 23 24 31 37 39 48 58 59 64 70 73 77 80 81 82 83 84 85 87 91 102 04 09 14 15 17 22 23 24 28 29 30 32 34 37 41 45 48 51 52 6 58 59 61 70 71 73 74 77 78 79 84 86 87 89 90 91 200 07 15 19 27 28 32 47 48 52 53 55 58 59 62 85 87 91 94 96 98 302 06 08 11 12 14 22 24 30 31 32 34 46 47 48 50 59 69 71 74 75 81 83 405 07 08 09 12 20 24 26 34 38 39 42 53 54 61 62 63 64 66 70 91 99 500 01 08 10 13 14 17 19 30 38 42 46 47 56 60 65 73 80 81 601 03 09 11 13 19 20 23 25 29 36 37 39 50

పేపర్ I లో మార్కులు: 2 10 19 22 28 35 41 47 49 54 62 65 66 72 74 90 96 100 03 07 13 31 43 44 50 53 65 69 72 76 81 94 2.9 14 22 31 33 4 35 37 41 42 45 54 61 66 83 88 90 93 99 301 13 15 16 17 25 38 39 41 43 45 51 52 57 6 66 67 76 84 85 86 87 98 400 13 15 18 19 21 28 29 30 31 36 41 44 51 52 57 59 65 75 76 81 86 87 88 90 92 95 502 05 15 18 26 28 29 31 33 34 35 39 54 61 66 70 77 89 92 93 94 622 34 41 41 45 46 47 48 54

పేపరు II

5 46 52 53 95 196 297 584 85

తరువాత పరీక్ష 1969 ఫిబ్రవరిలో జరుగుతుంది. ఫీనల్ ఫీ లేకుండా డిసెంబరు 23 వరకు స్వీకరించవచ్చు. పైను రూపాయి. దరఖాస్తులు కమిషనర్ వర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌కు తమ అధికారుల ద్వారా 1969 జనవరి ఎదివతేదీలోగా పంపాలి, నియమితమైన తేదీల తరువాత వచ్చే దరఖాస్తులు పరిగణించబడవు. అప్లికేషనులు కావలసిన వారు తమ దరఖాస్తులతోపాటు తగినన్ని స్టాంపులు గల భారీ కవరును పంపాలి.



విజయవాడ మొగల్రాజపురంలో సోమవారంనాడు ఉదయం టెలిఫోన్ తీగలను చక్కబరుస్తుండగా ప్రమాదవశాత్తు మరణించిన టెలిఫోన్ లైన్‌మన్

నాగభూమి అవతరణ దినోత్సవాలు

కోహిమా, డిసెంబరు 2— దేశంలోని 16 వ రాష్ట్రంగా అవతరించిన దిన సందర్భంగా నాగభూమి నేడు అయిదవ వార్షికోత్సవాలను జరుపుకున్నది

రాష్ట్రావతరణ దినోత్సవ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ టి ఎస్. అంగామీ ప్రసంగిస్తూ, నాగభూమిలో ఇంకా కొనసాగుతున్న ఉగ్రవాద పరిస్థితులను తొలగించి శాంతి నెలకొల్పాలని అన్నారు.

తిరుగుబాటు నాగాలతో స్నేహ సంబంధాలకుతనకోరికను తెలుపుతూ "వారిస్నేహాన్ని కోరడమే కాదు, అందరి సంక్షేమం కోసం చేసే ప్రయత్నంలో వారికి కూడా తగిన అవకాశం ఇవ్వగల"మని ఆయనఅన్నారు.

అన్ని వర్గాల నాయకులను ఒకచోట చేర్చి సమస్యలకు తుది పరిష్కారాలను అన్వేషించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

అజ్ఞాత నాగాలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతున్నవని, ఈ చర్చలకు పరిణంలేని రోజున తన్ను తమది కాలేదని ఆమాయకులను రక్షించడంలో ప్రభుత్వం అన్ని చర్యలను గైకొనగలదని శ్రీ అంగామీ అన్నారు.

తన గుండెలో శాంతికోసం తపన నడే ప్రతి వ్యక్తి పెదవోన నడుస్తున్న సోదర నాగ నాయకులకు బోధపరచి నాగాలందరిని సమన్వయపరచవలసి వున్నదని ఆయన స్పష్టపరచారు. ఇది మనకోసం కాదు; మన ముందు తరాల వారికోసం కూడాచేయాలి అని ఆయన పేర్కొన్నారు.

స్టార్‌సీరోలో పౌరసన్మాన్యాల కమిషన్ ముందు సాక్ష్యమివ్వడానికి వచ్చిన ఇద్దరు గ్రీక్ రాజకీయ ఖైదీలు నార్వేలో రాజకీయ ఆశ్రయం కోరినట్లు అస్లో వార్త.

విద్యుద్ఘాతం వల్ల టెలిఫోన్ ట్రెయినీ దుర్మరణం

మొగల్‌రాజపురంలో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, డిసెంబరు 2— పెనుగొలిక్ డిపార్టుమెంటుకు చెందిన లైన్‌మన్ ట్రెయినీ సుజ రావు నేటి ఉదయం 7—45 గంటలకు మొగల్‌రాజపురంలో టెలిఫోన్ లైన్ మీద ఏదో చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి వెనువెంటనే మరణించాడు.

టెలిఫోన్ల లైనులో ఏర్పడిన అంతరాయాన్ని సరిచేయుటకు లైన్‌మెన్ టెలిఫోన్ స్థంభం ఎక్కగా, దాని తీగెలకు ఎగువనే వున్న ఎలక్ట్రిక్ వైపు తెగి టెలిఫోన్ తీగల మీద పడివుండడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు తెలియవచ్చింది.

ప్రమాదం ఎవరి నిర్లక్ష్యంవల్ల జరిగినదా అనే విషయాన్ని టెలిగ్రాఫ్ ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు అధికారులు పరిశీలిస్తున్నారు.

మృతిచెందిన యువకుడు సత్తెనపల్లి తాలూకా ఎడ్లపల్లి వాస్తవ్యుడు. గత నాలుగు నెలలుగా టెలిఫోన్ డిపార్టుమెంటులో ఎక్స్‌టెన్షన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 24 వ తేదీకి పేర్మనెంటు అవవలసి.

నేటి మధ్యాహ్నం ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షకు పంపాడు.

విజయవాడలో నెయ్యి అమ్మకం

మొబైల్ వ్యాను ద్వారా

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

విజయవాడ, డిసెంబరు 2—పట్టణంలో నెయ్యి అమ్మకానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మొబైల్‌వాన్‌కు విన్న ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ఆహార, వ్యవసాయ డిపార్టుమెంటు డిప్యూటీ సెక్రటరీ శ్రీ ఎం. శ్రీరాములు కేంద్ర పాలనపరవర కార్యాలయం వద్ద ప్రారంభోత్సవం చేశారు.

పశుగణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హుస్సేన్ చంద్రరావు పాలనపరవర పశుకం అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ డాక్టర్ జయరామన్ ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు.

విన్న ఉదయం మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ ప్లాంటు మేనేజర్‌గా శ్రీ జయరామన్ బాధ్యతలు తీసుకున్నారు.

జంషెడ్‌పూర్ ఆంధ్ర నాటక సంఘం

డిసెంబర్ 15 నుంచి స్వర్ణోత్సవాలు ప్రారంభం

జంషెడ్‌పూర్, డిసెంబరు 2—జంషెడ్‌పూర్‌లోని ఆంధ్ర నాటక, సాహిత్య సంఘం స్వర్ణోత్సవాలు డిసెంబర్ 15 వ తేదీ నుంచి అయిదు రోజులపాటు జరుగుతాయని ఆ సంఘం కార్యదర్శి శ్రీ నారాయణరావు విన్న ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ఆ ఉత్సవాలకు హాజరౌతారు.

టాటా స్టీల్ డైరెక్టర్ ఇన్‌చార్జి శ్రీ ఎస్. కె. నానావతి స్వర్ణోత్సవ సూవెనీర్‌ను ఆవిష్కరిస్తారు

ప్రధాన పరిశ్రమల పట్టిక రూపొందింపు

ప్రభుత్వంచే కీలక పరిశ్రమల పట్టికలో మార్పులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 2— ప్రధాన పరిశ్రమల పట్టికను కేంద్రం రూపొందిస్తూ కీలక పరిశ్రమల పట్టికలో మార్పులు చేసింది.

కీలక పరిశ్రమలలో దేశ పరిశ్రమాభివృద్ధికి కావలసినవి వున్నాయి.

వీటికి కావలసిన విదేశ మారకద్రవ్యం, ఇతరమైన మంజూరులకు సంబంధించిన విషయాలలో ప్రత్యేకత ఇవ్వబడింది.

కీలక పరిశ్రమల జాబితాలో వ్యవసాయోత్పత్తులు, లోహ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ రసాయన పదార్థాలు ఖనిజ పరిశ్రమలు వున్నాయి.

ప్రధాన పరిశ్రమల పట్టికలో 43 రకాల ఉత్పత్తులకు చెందిన పరిశ్రమలు వున్నాయి

ఉత్పత్తి సాధనాల దిగుమతికి వచ్చిన విదేశీ మారకద్రవ్యం కేటాయింపు ప్రాధాన్యత ముందు వెనుకలను బట్టి ఈ ప్రధాన పరిశ్రమలకు ప్రత్యేకత లభిస్తుంది.

కేరళ ప్రభుత్వ బర్తరఫ్‌కు కేంద్రం విఫల యత్నాలు

శ్రీ నంబూద్రిపాడ్ ఆరోపణ

కోయంబత్తూరు, డిసెంబరు 2— శత్రుత్వంగా ఏర్పడిన కేరళ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి కేంద్రంలోని కాంగ్రెసు మంత్రివర్గం అనేకసార్లు విఫల ప్రయత్నాలు చేసిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్ నిన్న ఇక్కడ ఆరోపించారు.

తమిళనాడ్ మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఏర్పాటు చేసిన అయిదు రోజుల సభ ఉపసంహరణ సందర్భంలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ కేంద్ర న్యాయమంత్రి శ్రీ గోవిందమీనన్ "కేరళ ప్రజలను హింసాత్మక చర్యలకు ప్రేరేపిస్తున్నారు" అని ఆరోపించారు.

కేరళ కాంగ్రెసు నుంచి ఏకైక ప్రతినిధి అయిన శ్రీ గోవింద మీనన్ పరిశ్రమ వ్యవహారాలలో వైఫల్యం స్వయం నంరక్షణకు దక్కాన్ని ఉల్లంఘించడానికి ప్రోత్సాహించారని శ్రీ నంబూద్రిపాడ్ విమర్శించారు.

పాలకవర్గానికి, ప్రతిపక్షానికి మధ్యగల వివాదాలను పరిష్కరించడానికి ఇదే పద్ధతి అని కేంద్రం భావించినట్టయితే "కనీసం విషయంలో మహారాష్ట్రకు కూడా ఈ పద్ధతే అనుసరణీయమని ఆయన సూచించారు.

కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రంలోని ప్రతిపక్షం సమస్త రక్షణకు పూనుకొనాలన్న విలువును కనుక ప్రతిపక్షం ఇచ్చినట్టయితే శ్రీ గోవిందమీనన్ సమర్థించుకున్నారా అని అయన అడిగారు.

కడచిన రెండు నెలలలోను కేరళలో కోపోద్రేకాలను రెచ్చగొట్టడానికి శ్రీ గోవిందమీనన్ రెండుమిదిసార్లు కేరళ వచ్చారని, అయితే ఆయన ఎయత్నాలన్నీ విఫలమైనాయని శ్రీ నంబూద్రిపాడ్ అన్నారు.

పూల్‌పల్లి సంఘటనలు

కమ్యూనిజం చరిత్రలోనే కొత్త పరిణామమని కేరళ వ్యవసాయ మంత్రి వివరణ

కొట్టాయం, డిసెంబర్ 2—పూల్‌పల్లి, తెలివెరి సంఘటనల ఫలితంగా కేరళలో అతి తీవ్రమైన రాజకీయ పరిస్థితి ఏర్పడిందని అతివాద కమ్యూనిస్టు వర్గానికి చెందిన వ్యవసాయ మంత్రి శ్రీ గోవిందన్ నాయర్ ఇక్కడ పి.టి.ఐ విలేకరితో అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఇది కమ్యూనిస్టు చరిత్రలో ముఖ్యమైన పరిణామం అని. దీనిని ఉన్మరించడంవలనగాని స్థూలంగా చూడడంవలనగాని ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సమ్మిళితమైన ఒక కొత్త వర్గం ఏర్పడిందనడానికి ఈ సంఘటనలు ఋజువు చేస్తున్నాయని ఇది అధికారాన్ని ఇతర పద్ధతుల ద్వారా హస్తగతం చేసుకొనాలనిభావిస్తున్నదని అంటూ, ఇదొక కొత్త పరిస్థితి అని శ్రీ నాయర్ అన్నారు.

విప్లవం లేకుండా కూడా ప్రజలకు కొంత మేలు చేయవచ్చునని ఋజువు చేయడమే ఆ పద్ధతికి వివరణ మార్గమని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక ద్రవిడనాడు ఏర్పాటు వాదన

ఉద్దేశం ఇంకా మారలేదని మద్రాసు రెవిన్యూ మంత్రి ఉద్ఘాటన

మధురై, డిసెంబర్ 2— ద్రవిడనాడు ఏర్పడాలని కొన్ని సంవత్సరాల క్రితం ద్రవిడ మున్నేట్రకజగం చేసిన ప్రతిపాదన వెనుకనున్న అభిప్రాయాలు కారణాలు ఇంకా సమసిపోలేదని మద్రాసు ప్రభుత్వపు రెవిన్యూమంత్రి శ్రీ మత్తయాలగన్ విన్న ఇక్కడ వెల్లడి చేశారు.

"1952 లో పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష వలన దేశక్షేమం దృష్ట్యా ప్రత్యేక ద్రవిడనాడు ఏర్పడాలన్న వాదన వదలివేసినా ఆ వాదన వెనుకనున్న సంకల్పాలు. కారణాలు ఇంకా వీడిపోలేదు" అని ఆయన వివరించారు.

మధురై డి.ఎం.కె. శాఖవారు ఏర్పాటు చేసిన తమిళనాడు ఉత్సవాన్ని ప్రారంభిస్తూ ఆయన అలా అన్నారు.

కేంద్రం—రాష్ట్ర సంబంధాల గురించి ఆయన ప్రస్తావిస్తూ, అధికారం అన్నది కేంద్రం. రాష్ట్రాల మధ్య సమంగా పంచాలని, అలా అయితే పూర్తిగా కేంద్రం పైనే ఆధారపడకుండా రాష్ట్రాలు తమ అవసరాలను తీర్చుకొనగలవని ఆయన అన్నారు.

రాష్ట్రాల పేరు మార్చడానికి కూడా కేంద్రాన్ని, పార్లమెంటును అభ్యర్థించవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

ఎంతో చిత్తశుద్ధితో నిజాయితీగా మాట్లాడడానికి కారణం మారిపోతున్న కాలపరిస్థితులేనని ఆయ అన్నారు.

"రాష్ట్రాల అధికారాలు పరిమితమని రాజ్యాంగం నిర్ధారిస్తే కాలానుగుణంగా రాజ్యాంగాన్ని మార్చవచ్చును" అని శ్రీ మత్తయాలగన్ అన్నారు.

'గృహ పరిశ్రమ'గా మారిన దొంగ కరెన్సీనోట్ల ముద్రణ

లోకసభలో పలువురు సభ్యుల ఆందోళన

ముద్రాపకులను పట్టుకొనడానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని ఉప ప్రధాని హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 —

దేశంలోని వివిధ ప్రాంతాలలో కానవస్తున్న దొంగ కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నవారిని పట్టుకొనడానికి చర్యలు గైకొనడంలో ప్రభుత్వం ఉపేక్షించే సమస్య లేదని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో స్పష్టంచేశారు

దొంగ కరెన్సీనోట్లు ముద్రణ దేశంలో ఒక గృహపరిశ్రమగా మారినదని పలువురు సభ్యులు ఏర్పాటు చేశారు.

ఈ దొంగ నోట్లను నేపాల్‌ద్వారా చైనా దొంగదాటుగా రవాణా చేస్తున్నట్టు కొంతమంది సభ్యులు పేర్కొన్నారు.

నేపాల్‌లో ఒకని దగ్గర స్వాధీనం చేసుకున్న పది రూపాయల దొంగ నోట్లను గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్ నూతన పెండెంటును ఎంపికం జరిగిందని అని చైనాలో తయారైనవి కావని వ్రాతపనిక్రియాపుల్లో పెల్లడైనదని అంతేకాకుండా శ్రీ పి కె దేవ్ అడిగిన ప్రశ్నకు ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె సి పంత్ సమాధానం చెప్పారు.

తుది నివేదిక ఇంకా అందవలసి వున్నదని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలు జరిపిన దర్యాప్తును సమన్వయపరచే ఉద్దేశంతో కేంద్రదినేర పరిశోధకశాఖ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

చైనానుంచి ఇండియా తూర్పు ప్రాంతాలకు దొంగ కరెన్సీనోట్లు చేరుతున్నవని శ్రీ రాజేంద్రనాథ్ బారువా, శ్రీ హేమ్ బారువాలు చెప్పారు.

దొంగ నోట్లు దేశంలోకి దొంగదాటుగా రవాణా కాకుండా చూడడానికి ప్రభుత్వం చర్యలు గైకొనగలదని ఉప ప్రధాని శ్రీ దేశాయ్ చెప్పారు.

ఇండియా, నేపాల్‌ల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం వలితంగా సరిహద్దులలో గట్టి బందోబస్తు జరిగినదని దొంగనోట్ల రవాణాను అరికట్ట వచ్చునని ఆయన అన్నారు.

మద్రాసు సెంట్ జార్జికోట ఎదుట తిరిగి జెండా ప్రతిష్ఠాపన

మద్రాసు, డిసెంబరు 2—మద్రాసులో సెంట్ జార్జికోటకు ఎదురుగా 150 అడుగుల ఎత్తుగావున్న ధ్వజస్తంభంపై తిరిగి విన్న ఉదయం జాతీయ పతాకం ఆవిష్కృతమైంది.

ప్రతి నిత్యం ఎగురవేస్తున్నట్టే మొన్న ఉదయం జెండా ప్రతిష్ఠిస్తుంటే త్రాడు కిందకు జారి దింది. మొన్న సాయం తం తిరిగి క్రొత్తగా త్రాడుకట్టారు.

హిందుస్థాన్ షిప్‌యార్డ్ అభివృద్ధి పథకం

కేంద్రప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 — విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ స్థాపించేసిన ఎని కోట్ల రూపాయల అభివృద్ధి పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

సంవత్సరానికి ఆరు నౌకలు తయారు చేయాలిగిన పద్ధతిగా యార్డును తీర్చిదిద్దడానికి ఈ పథకం ఉద్దేశింపబడింది.

పథకం అవకాశాల వివేదికను పరిశీలిస్తున్న ప్రభుత్వం కొన్ని పనులు ప్రారంభించడానికి, అత్యవసరమైన పరికరాలను కొనుగోలు చేయడానికి అనుమతి నిచ్చింది.

షిప్‌యార్డు పనిచేస్తున్న తీరుపై పరిశీలన జరిపిన ఒక కమిటీ సిఫారసుల ననుసరించి ఈ అభివృద్ధి పథకం చేపట్టడం జరుగుతున్నది.

తెగిన వ్రేలుకు ప్లాస్టిక్ శస్త్రచికిత్స

తిరువేంద్రం, డిసెంబర్ 2—ఇక్కడ ప్రభుత్వ మెడికల్ కాలేజీలోని ప్లాస్టిక్ శస్త్రచికిత్సా విభాగం తెగిన అవయవాన్ని తిరిగి కలపడంలో తొలి ప్రయత్నం చేసి కృతకృత్యమైంది. కేరళలో ఇట్టి చికిత్స జరగడం ఇదే ప్రథమం.

తిరువేంద్రం సమీపానకల పొంగ మూరు అను గ్రామం కలదు. అతడి లోని ఒక ఇంటిలో 3 ఏళ్ళ వయస్సుగల పసిపిల్లకొచ్చిపిముక్కలుచేస్తూ చిటికెన వ్రేలు కోసుకొన్నది. అదారికను వెంటనే తెగిన వ్రేలుతో పాటు ఇక్కడికి తీసికొని వచ్చి మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ప్లాస్టిక్ శస్త్రచికిత్సచేసి తెగిన వ్రేలునువిజయవంతంగా తిరిగిఅతికించారు.

ఈ విభాగం కొన్ని మాసాల క్రితమే స్థాపితమైంది. కేరళలోగల ఈ మాదిరి వైద్య సంస్థలలో ఇదే మొదటిది.



దిట్టమైనది...
ఖచ్చితమైన నిర్మాణము...
విశిష్టమైన రచన

హెర్క్యులిస్

మీ కొరకే నిర్మించబడింది



హెర్క్యులిస్
సైకిల్‌కంటే
జీవితకాలపు నేస్తము

హెర్క్యులిస్ 135 దేశాలలో ప్రసిద్ధిగా అభివర్ణించెను. భారతదేశంలో ఎక్కువగా అమ్మకమైపోయేదికూడా ప్రపంచంలో పెద్ద సైకిల్ తయారీదారులైన ట్యూర్ అన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కె వారి నూతన సాంకేతిక విజ్ఞాన కొశల్యాన్ని వినియోగించి పొరి తప్పక పటిష్టంలో అతి అద్భుతంగా నిర్మింపబడింది ఆ సైకిల్‌మీద పెట్టుబడి ఎంతో ఆమూల్యమైనది. హెర్క్యులిస్‌ను వాడండి. మీరిచ్చే పరవసమైన వెలకు ఇది అమోఘమైన సైకిలు.

ఇండియాలో తయారీ:
టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూర్—సంకరాపు 59
కొ పైబుడ్డు ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కలకత్తా 1
హెర్క్యులిస్ సైకిల్ & హార్డ్‌వేర్ కంపెనీ యు.కె.వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుతో ఉపయోగించుటకు నిజమైన లైసెన్సుతో తయారీ.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.

బారాబతి రాఫిల్ - కటక్

(ఒరిస్సా ప్రభుత్వముచే అనుమతించబడినది)

24-11-68 న జరిగిన డ్రా వివరములు

ఫస్టు ప్రయిజు : శ్రీ మోతీలాల్ — పంజాబ్

మూడు సెకండు ప్రయిజులు :

(1) శ్రీ S. కృష్ణమూర్తి-U.D.C; హైద్రాబాదు (ఆంధ్రా)
(2) శ్రీమతి హీరాచరణ్—U. P; (3) ధర్మవీర్-M. P.

మూడు థర్డు ప్రయిజులు :

(1) శ్రీ V. V. నాగభూషణరావు-ఛత్రపూరు, (2) శ్రీ రామ సరన్ ప్రసాద్-బిహార్, (3) శ్రీ నరేంద్ర కుమార్-M.P.

పూర్తి లిస్టులు డిశంబరు 15 వ తేదీ దాటిన తరువాత లభ్యము కాగలవు.

పూర్తి వివరములకు : భైరాబ్ చంద్రమహంతి,
గౌ॥ కార్యదర్శి : బారాబతి రాఫిల్ కమిటీ,
కటక్-5 (ఒరిస్సా)

విద్యారంగం విషయంలో ఆర్థిక శాస్త్రవేత్తల భావన

మారవలెనని కొత్తగూడెం కాలేజి సభలో మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కొత్తగూడెం, డిసెంబరు 2—

విద్యకోసం వ్యయపరచే కోట్లాది రూపాయలను ప్రభుత్వం వృధా చేస్తున్నదనే అభిప్రాయంతో కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు వున్నారని, వారు తమ భావనలను మార్చుకోవలెనని, విద్యావిజ్ఞానాల అభివృద్ధికోసం మరెంత ఖర్చుపెట్టినా అది తక్